FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ... అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :164 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ మంగళవారం- 03 - ఫిబ్రవరి - 2026

## వెనెజువెలా చమురు కొనుగోలుకు భారత్ సిద్ధం!




**"చమురు విషయంలో ఒప్పందం కుదుర్చుకోవడానికి మేము చైనాను స్వాగతిస్తున్నాం,**

**భారత్ ఇకపై ఇరాన్ నుంచి కాకుండా వెనెజువెలా నుంచి చమురును దిగుమతి చేసుకుంటుంది.**

న్యూయార్క్: వెనెజువెలా నుంచి చమురు దిగుమతులకు భారత్ ముందుకొచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వెనెజువెలాకు చైనా ఇచ్చిన అప్పును తిరిగి చమురు రూపంలో పొందనుందా.. అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "చమురు విషయంలో ఒప్పందం కుదుర్చుకోవడానికి మిగతా..2లో

## ఇరాన్‌పై దాడి చేస్తే 'ప్రాంతీయ యుద్ధం'



**ఖమేనీ హెచ్చరిక**

**ఈయూ దేశాల సైన్యాలన్నీ ఉగ్రసంస్థలే!**

దుబాయ్: అమెరికా తమపై దాడికి పాల్పడితే అది పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు. "మేం యుద్ధ ప్రేరేపకులం కాదు. కానీ తమపై దాడికి పాల్పడేవారికి ఇరాన్ గట్టిగా సమాధానం చెబుతుంది" అని ఖమేనీ అన్నారు. యుద్ధనౌకలను ట్రంప్ యంత్రాంగం రంగంలోకి దించాక ఖమేనీ ఇంత సూటిగా అమెరికాను హెచ్చరించడం ఇదే ప్రథమం. అయితే అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై బలప్రయోగం చేస్తారా లేదా అన్నది ఇంకా ఇదమిత్థంగా తేలలేదు. ఇరాన్ తమతో చర్చలకు సిద్ధమవుతోందంటున్న ట్రంప్, టెహ్రాన్ అనుసరిస్తున్న అణ్వాయుధ విధానం వల్ల తలెత్తుతున్న సమస్యను కూడా తానే పరిష్కరిస్తానని అంటున్నారు. మిగతా..2లో

## బొగ్గు గనులను ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించడం లేదన్న తమిళనాడు ఎంపీ



- **2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు కేటాయించినట్లు వెల్లడి**
- **రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి స్పందించిన కేంద్రమంత్రి**

హైదరాబాద్ : తాడిచెర్ల-1 బొగ్గు గనుల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు దీనిని కేటాయించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో వెల్లడించారు. మిగతా..2లో

## గెలవక ముందే రౌడీయిజం చేస్తే గెలిచాక రాక్షస రాజ్యం చేస్తారా....?

**రామగుండంలో ఏకగ్రీవం పేరుతో బీజేపీ అభ్యర్థి కుటుంబానికి బెదిరింపులు..**


**స్టేట్ ఎలక్షన్ కమిషన్, డీజీపీకి బాధితురాలి ఫిర్యాదు...**

**గెలవాలంటే శత్రువుతో పోరాడాలి కానీ బెదిరింపులు కాదు...**






తెలంగాణ బ్యూరో//ఫిబ్రవరి 02(ఆకాంక్ష) : "అన్నా మా నాయనని చంపేశారు.. నన్ను పోటీ చేయొద్దని చెప్పినట్టు వినకపోతే పోటీ చేయాలని చూస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారు. అని ఓ సినిమా సన్నివేశంలో ఓ నటి తమ బాధను చెప్పుకున్న సమయంలో ఆ నటుడు నేను చచ్చిపోతే నువ్వు భయపడాలి.. నేను బ్రతికి ఉండగా నీకెందుకమ్మా బాధ.. నామినేషన్ వేసి నీ ప్రచారాన్ని చేసుకో అంత నేనే చూసుకుంటా... రాజకీయాల్లో నా శత్రువును ఓడించాలని చూస్తా తప్ప నేను వారి నాశనాన్ని కోరుకోను" అని చెప్పిన ఒక్క సినిమా డైలాగు ఇప్పుడు రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు వర్గం పడుతుంది... గెలవాలంటే శత్రువుతో పోరాడాలి కానీ బెదిరింపులు కాదు అనే విషయాన్ని సదురు నాయకులు మరిచిపోయినట్టున్నారు.. గెలవలేక బెదిరింపుల, లేక గెలిచే సత్తాలేక బెదిరింపుల అనే సందేహాలు ఇప్పుడు అందరిలోనూ వ్యక్తం అవుతున్నాయి. రామగుండం నియోజకవర్గంలో ఇటీవలి రాజకీయ పరిణామాలు ప్రజాస్వామ్య విలువలపై ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక సినిమా సన్నివేశంలో వినిపించిన "గెలవాలంటే శత్రువుతో



పోరాడాలి కానీ బెదిరింపులు కాదు"అనే భావన ఈరోజు రామగుండం రాజకీయ వాతావరణానికి అద్దం పడుతున్నట్లుగా కనిపిస్తోంది. రాజకీయ పోటీ అంటే ప్రజల మద్దతు కోసం ఆలోచనలతో, అభివృద్ధి అజెండాలతో జరగాలి కానీ భయపెట్టే ప్రయత్నాలతో కాదు అనే అభిప్రాయం సామాజిక వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.నియోజక వర్గంలో కొందరు రాజకీయ నాయకులు ప్రత్యర్థులను బెదిరిస్తున్నారనే ఆరోపణలు వెలుగులోకి రావడం ప్రజల్లో చర్చకు దారి తీస్తోంది. "పోటీ చేయొద్దు, చేస్తే పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అనే తరహా హెచ్చరికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. మిగతా..2లో

## మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకొచ్చాయి




**రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కదిలారని**

**రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు.**

హైదరాబాద్: కేసీఆర్‌కు సిట్ నోటీసులను నిరసిస్తూ ఆదివారం రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కదిలారని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకొచ్చాయని చెప్పారు. పార్టీ క్యాడర్‌కు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో పాలనా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని కేటీఆర్ అన్నారు. మిగతా..2లో

## చీరపై కాదు బడ్జెట్‌పై దృష్టి పెట్టండి ఇదే ప్రశ్న వారిని అడిగేవారా



- **బడ్జెట్ వేళ తన చీర గురించి చర్చ జరగడంపై నిర్మలసీతారామన్ మండిపాటు**
- **పురుషమంత్రులను కూడా ఇలా దుస్తుల గురించి అడుగుతారా అని నిలదీత**
- **బడ్జెట్‌పై దృష్టిపెట్టాలని, తన చీరలపై కాదని హితవుపలికిన నిర్మల**

ఢిల్లీ : ప్రతీసారి బడ్జెట్ కేటాయింపుల వేళ పార్లమెంటులో తాను ధరించిన చీరలపై చర్చలు జరగుతుండటంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. బడ్జెట్ రోజు తానేం ధరించబోతున్నాననే ప్రశ్నలు

## జాతీయ భద్రతకు సంబంధించిన విషయం మాట్లాడుతుంటే అడ్డుకున్నారు


**అవి మాట్లాడితే అంతా తెలిసిపోయేదని తనను ఎందుకు మాట్లాడనివ్వట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించిన రాహుల్**



ఢిల్లీ: పార్లమెంట్‌లో జాతీయ భద్రతకు సంబంధించిన విషయాన్ని మాట్లాడాలని యత్నిస్తే తనను అడ్డుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనేవి తాను చెప్పే మాటలు కాదని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాశారని వెల్లడించారు. ఈ పుస్తకం బయటకు వస్తే అసలు విషయాలు ప్రజలకు తెలిసిపోతాయనే భయంతో ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం బయట మీడియాతో మాట్లాడిన రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. నరవణే రాసిన పుస్తకం పబ్లిష్ అయితే ప్రభుత్వ నేతలు మన సైన్యాన్ని ఎలా నిరాశపరిచారనే విషయాలు ప్రజలు తెలుసుకుంటారని రాహుల్ గాంధీ తెలిపారు. డోక్లాం అంశంలో ఆర్మీ మాజీ చీఫ్ రిటైర్డ్ జనరల్ ముకుంద్ నరవణే ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఏం మాట్లాడారో చెప్పేందుకు యత్నించానని పేర్కొన్నారు. అవి మాట్లాడితే అంతా తెలిసిపోయేదని తనను ఎందుకు మాట్లాడనివ్వట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. "నన్ను మాట్లాడనివ్వడం లేదు. నేను కేవలం రెండు మూడు వాక్యాలు మాత్రమే మాట్లాడాల్సి ఉంది. అవి మాట్లాడితే అంతా తెలిసిపోతుంది. కానీ నన్ను మాట్లాడనివ్వలేదు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన విషయం. ఇవి ఆర్మీ మాజీ చీఫ్ చెప్పిన మాటలు. రాజ్‌నాథ్ సింగ్‌తో, ప్రధాని మోదీతో ఆయన జరిపిన సంభాషణ. నేను చెప్పేదల్లా ఒక్కటే, ఆర్మీ మాజీ చీఫ్ ఏం రాశారో, రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఆయనకు ఎలాంటి ఆదేశాలు ఇచ్చారో మిగతా..2లో

## తెలుగు రాష్ట్రాలకు 'గేమ్ ఛేంజర్' గా హైస్పీడ్ రైళ్లు హైదరాబాద్ నుంచి 2గంటల్లోనే!

- **అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో రూ. 72,468 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు**
- **కొత్త రైల్వే ప్రాజెక్టులు, వంతెనల గురించి సర్వే జరుగుతోంది**
- **భూటాన్‌కు అనుసంధాన ప్రాజెక్టులు చేపడుతున్నాం**



ఢిల్లీ : దేశంలో ఇకపై హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కి.మీ వేగంతో పరుగులు పెడతాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. "హైదరాబాద్ నుంచి చెన్నై, పుణె, బెంగళూరుకు 3హైస్పీడ్ రైళ్లు వేస్తాం. దీనితో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో, పుణెకు 1.55 గంటల్లో, చెన్నైకు 2.55 గంటల్లో చేరుకోవచ్చు. హైస్పీడ్ కారిడార్‌తో ఏపీ-తెలంగాణ-తమిళనాడు మధ్య ఆర్థిక, వైద్య, ఆరోగ్య, పర్యాటక రంగాలు అభివృద్ధి చెందుతాయి. హైస్పీడ్ రైళ్లు తెలుగు రాష్ట్రాలకు గేమ్ ఛేంజర్‌గా మారతాయి" అని వైష్ణవ్ తెలిపారు. అలాగే అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో రూ.72,468 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు చేపడతామని వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతం కొత్త రైల్వే ప్రాజెక్టులు, వంతెనల గురించి సర్వే జరుగుతోందన్నారు. భూటాన్‌కు అనుసంధాన ప్రాజెక్టులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

### అండర్ గ్రౌండ్ రైల్వే ట్రాక్

బంగాల్‌లోని సిలిగురి మీదుగా ఈశాన్య ప్రాంతాన్ని భారత్‌తో కలిపే ఈ ఇరుకైన భూభాగాన్ని 'చికెన్స్ నెక్' అని పిలుస్తారు. ఇది భారత్ కు చాలా వ్యూహాత్మక ప్రాంతం. అందుకే భారత్ తో ఈశాన్య రాష్ట్రాలను అనుసంధానం చేసేందుకు 40 కి.మీ మేర భూగర్భ రైల్వే ట్రాకుల నిర్మాణానికి కేంద్రం ప్రణాళిక వేసిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. మిగతా..2లో

## వంగవీటి రంగాతో అంబటి రాంబాబును పోల్చడం దారుణం



- **వైసీపీ భ్రష్టు పట్టిపోయిందన్న కొల్లు రవీంద్ర**
- **కులాలు, మతాల పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపాటు**
- **అంబటిపై దాడిని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని వ్యాఖ్య**

అమరావతి : వైసీపీ పార్టీ భ్రష్టు పట్టిపోయిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆ పార్టీపై రోజురోజుకూ ప్రజా వ్యతిరేకత పెరుగుతోందని చెప్పారు. ప్రజాగ్రహం కారణంగానే అంబటి రాంబాబు నివాసంపై దాడి జరిగిందని అన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కులాలు, మతాల పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

## గుంట నక్కలు కలిసి కుట్రలు చేస్తున్నాయి...


- **ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ డ్రామాలు...**
- **తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వాక్యాలు..**



హైదరాబాద్//ఫిబ్రవరి02(ఆకాంక్ష) : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రాజకీయ లబ్ధికి వాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ గుంట నక్కలతో కలిసి డ్రామాలాడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ అంశంలో సిట్ విచారణను తప్పుపడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం సరికాదని ఆమె వ్యాఖ్యానించారు. చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, విచారణకు సహకరించాల్సిందేనని స్పష్టం చేశారు.మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావును సిట్ అధికారులు విచారించిన సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ, ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదై రెండేళ్లు అవుతున్నా ఇప్పటికీ విచారణ ఎందుకు ముగియలేదని ప్రశ్నించారు. ఇది ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. విచారణను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తూ రాజకీయ రంగు పులుముతున్నారని ఆరోపించారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో మిగతా..2లో

## అంబటి కుటుంబ సభ్యులు నిలదీయాల్సింది జగన్‌నే

- ★ **కావులను ఓటు యంత్రాలుగానే ఆ పార్టీ వాడుకుంటోందని మండిపడ్డారు.**
- ★ **అంబటి కుటుంబ సభ్యులు, సానుభూతి పరులు జగన్‌ను నిలదీయాలన్నారు.**



అమరావతి: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని డైవర్ట్ చేయడానికే అంబటి రాంబాబును వైకాపా అధినేత జగన్ పావులా వాడుకున్నారని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ఈ విషయంలో అంబటి కుటుంబ సభ్యులు, సానుభూతి పరులు జగన్‌ను నిలదీయాలన్నారు. కావులను ఓటు యంత్రాలుగానే ఆ పార్టీ వాడుకుంటోందని మండిపడ్డారు. కాపు రిజర్వేషన్‌ను జగన్ రద్దు చేస్తున్నప్పుడు అంబటి నోరెత్తలేదని విమర్శించారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## గుంట నక్కలు కలిసి కుట్రలు చేస్తున్నాయి...

నిజాలు బయటకు రావాలంటే సిట్ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని కవిత డిమాండ్ చేశారు. దోషులు ఎవరో తేల్చి వారికి కఠిన శిక్షలు పడేలా చూడాలని కోరారు. అయితే విచారణ పేరుతో రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడటం సరికాదన్నారు. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నాటకాలకు దిగిందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న అసలు సమస్యలను పక్కన పెట్టి, రాజకీయ ప్రతీకారమే లక్ష్యంగా ఈ విచారణను వాడుకుంటున్నారని విమర్శించారు. గుంట నక్కలతో చేతులు కలిపి కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌తో పాటు తన భర్త ఫోన్లు కూడా ట్యాప్ చేశారన్న అనుమానం తమకు ఉందని కవిత వెల్లడించారు. ఈ విషయంపై సిట్ అధికారులు పిలిస్తే తాను విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు. తాను చట్టానికి అతీతం కాదని, నిజం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. సిట్ విచారణలో ఏం జరిగిందన్న అంశంపై మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావే స్వయంగా ప్రజలకు వివరణ ఇస్తారని కవిత తెలిపారు. కేసీఆర్‌పై అనవసర ఆరోపణలు చేస్తూ రాజకీయంగా దెబ్బతీయాలనే ప్రయత్నాలు ఫలించవని హెచ్చరించారు. చివరికి నిజమే గెలుస్తుందని, ప్రజలు కూడా ఈ డ్రామాలను గమనిస్తున్నారని ఆమె వ్యాఖ్యానించారు.

## జాతీయ భద్రతకు సంబంధించిన విషయం మాట్లాడుతుంటే అడ్డుకున్నారు

ఆ విషయాలను సభలో చెప్పాలనుకుంటున్నాను. ఎందుకు వాళ్లు ఇంతలా భయపడుతున్నారో అర్థం కావడం లేదు.“

### రాహుల్‌గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత

“ఇది నేను చెప్పింది కాదు, మాజీ ఆర్మీ చీఫ్ ఒక పుస్తకంలో రాశారు. అయితే, ఆ పుస్తకాన్ని ప్రచురించేందుకు అనుమతించడం లేదు. అది అలాగే పక్కకు పడిపోయింది. ఆర్మీ చీఫ్ దృక్కోణాన్ని వెల్లడిస్తుంది. అయినా ఆర్మీ చీఫ్ చెప్పినదానికి ఎందుకు భయపడుతున్నారు. దాని నుంచి మనం ఏదో ఒకటి నేర్చుకుంటాం. కచ్చితంగా, మనం ప్రధానమంత్రి, రాజ్‌నాథ్ సింగ్ గురించి మాత్రం ఏదో ఒకటి తెలుసుకుంటాం. అలాగే మన సైన్యాన్ని దేశ రాజకీయ నాయకత్వం ఎలా నిరాశపరిచిందో కూడా నేర్చుకుంటాం. నరవణే తన పుస్తకంలో ప్రధానమంత్రి, రాజ్‌నాథ్ సింగ్ గురించి స్పష్టంగా రాశారని నేను చెబుతున్నాను. అది ఒక వ్యాసంలో వచ్చింది. నేను ఆ వ్యాసాన్ని ఆధారంగా చూపిస్తున్నాను. వారు నన్ను మాట్లాడనివ్వడం లేదు. వారు భయపడుతున్నారు, ఎందుకంటే అది బయటకు వస్తే, నరేంద్ర మోదీ, రాజ్‌నాథ్ సింగ్ వాస్తవ విషయాలు ప్రజలకు అర్థమవుతాయి.“ అని రాహుల్ గాంధీ అన్నారు.

### ఎందుకు భయపడుతున్నారు?: ప్రియాంక గాంధీ

మరోవైపు రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఆయన సోదరి, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ స్పందించారు. రాహుల్ మాట్లాడుతున్న మాటల్లో నిజం లేకపోతే, వాటికి సరైన ప్రామాణికత లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. పుస్తకంలోని ఒక్క లైన్ గురించి రాహుల్ ప్రస్తావించగానే అధికార పక్ష సభ్యులు అంత ఆగ్రహానికి గురవ్వాల్సిన అవసరం ఏముందని అన్నారు.

## వంగవీటి రంగాతో అంబటి రాంబాబును పోల్చడం దారుణం

వంగవీటి రంగాతో అంబటిని పోల్చడం దారుణమని అన్నారు. ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి రోడ్డు పక్కన నిలబడి మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి? అని ప్రశ్నించారు. అంబటిపై దాడిని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. అంబటిని ప్రతి ఒక్కరూ చీదరించుకుంటున్నారని చెప్పారు. సభ్యసమాజం తల దించుకునేలా వైసీపీ నేతల ప్రవర్తన ఉందని రవీంద్ర అన్నారు. పేదల రేషన్ బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీసీలు అంటూ జోగి రమేశ్ మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలమైన తమపై దాడులు జరిగాయని, అప్పట్లో తమ అరెస్ట్ లు జరిగినప్పుడు జోగి రమేశ్ ఏమయ్యాడని ప్రశ్నించారు. తప్పు చేసిన ప్రతి ఒక్క వైసీపీ నేతపై కేసులు పెట్టి, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## అంబటి కుటుంబ సభ్యులు నిలదీయాల్సింది జగన్‌నే

మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నిమ్మల మీడియాతో మాట్లాడారు. “ముద్రగడ పద్మనాభ రెడ్డి అని పేరు పెట్టుకున్న వ్యక్తికి ఇవాళ కాపుల గురించి లేఖ రాసే అర్హత ఎక్కడుంది..? చంద్రబాబు తల్లిదండ్రులను ఉద్దేశించి నోరు పారేసుకుంటున్న అంబటికి అతని కుటుంబసభ్యులు ఆరోజే తప్పని ఎందుకు చెప్పలేకపోయారు? కులాలను రెచ్చగొట్టి చిచ్చుపెట్టేందుకే వైకాపా కులం కార్డులు తీస్తోంది. కాపుల సంక్షేమం, భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉన్నాయని చరిత్ర చెప్తోంది” అని నిమ్మల అన్నారు.

## రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

4 శాతానికి పెంచాలని కోరినా పట్టించుకోలేదు. కేంద్రానికి మాత్రం 4.3 శాతం పెట్టుకున్నారు. దానినే రాష్ట్రాలకు కూడా వర్తింపజేయాలి కదా. గేమింగ్ పరిశ్రమకు హైదరాబాద్ కేంద్రంగా ఉంది. అయినా ఈ నగరంపై దృష్టి పెట్టలేదంటే తెలంగాణ ఏం తప్పు చేసింది? దేశంలో హైదరాబాద్ మెడికల్ హబ్‌గా ఉంది. ఇతర దేశాల నుంచి సైతం ఇక్కడికి రోగులు వస్తున్నారు. ప్రాంతీయ మెడికల్ హబ్‌ల ఏర్పాటులో కూడా రాష్ట్రానికి చోటు లేదు. నగరంలో 56 కిలోమీటర్ల దూరం మూసీ పునరుజ్జీవంతో ఇన్‌ల్యాండ్ వాటర్ ప్రాజెక్టు కోసం నిధులు ఇవ్వాలని ప్రధానిని సైతం అడిగాం. అయినా బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారు.

### రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తిని పట్టించుకోలేదు

రామప్ప వంటి అద్భుత దేవాలయాలతో పాటు, టైగర్ రిజర్వులు, ఇరువైపులా నదులు, జలపాతాల వంటివి అనేకమున్నా రాష్ట్రానికి టూరిజం నిధుల కేటాయింపులో కూడా పట్టించుకోకపోవడం బాధాకరం. రేర్ ఎర్త్ ఖనిజాలపై దృష్టి సారించే అవకాశమున్న ప్రతిచోటుకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు వెళ్లాలని ప్రయత్నం చేస్తున్నా పట్టించుకోలేదు. సత్తుపల్లి, రామగుండం వంటి ప్రాంతాల్లో సింగరేణి తవ్విన మట్టిలో ఇవి ఉన్నాయి. మారుతున్న ప్రపంచ పరిస్థితుల్లో సెమీ కండక్టర్లపై కొన్ని దేశాలు గుత్తాధిపత్యం సాధించే పరిస్థితి వస్తోంది. ఆయా దేశాలు సరఫరా చేస్తే తప్ప ఎలక్ట్రానిక్ పరికరాలు ఉత్పత్తి చేసే పరిస్థితి ఉండదు. అటువంటి పరిస్థితి నుంచి మనదేశం బయటపడాలనే రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తికి తెలంగాణకు అవకాశం ఇవ్వాలని కోర్చా. దీనివల్ల దేశానికి ఉపయోగమని కేంద్రానికి చెప్పాం. అయినా పట్టించుకోలేదు. మూడు రైలు మార్గాలు మాత్రమే ఇచ్చినా...ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటానికి కనీసంగా రావాల్సినవి రాలేదు” అని ఉప ముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

## 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు కేటాయించినట్లు వెల్లడి

2019 మార్చిలో ఉన్నత స్థాయి కమిటీ నివేదిక ఆమోదం అనంతరం, 2020 జూన్ నుంచి బొగ్గు గనుల కేటాయింపుల ప్రక్రియ మారినట్లు తెలిపారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి కేంద్రమంత్రి స్పందించారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కేంద్ర బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, ఇది తెలంగాణ ప్రజలను నిరాశపరిచిందని అన్నారు. 2020 జూన్ నుంచి బొగ్గు వేలం ప్రక్రియలో ప్రభుత్వరంగ సంస్థలకు బొగ్గు బ్లాక్‌లు కేటాయించలేదని తమిళనాడుకు చెందిన ఎంపీ డాక్టర్ తంబిదురై అన్నారు. వేలం ప్రక్రియలో రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రైవేటు రంగ కొనుగోలుదారులకు కట్టపెడుతున్నారని ఆరోపించారు. దీంతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, తెలంగాణ విద్యుత్ సంస్థకు తాడిచెర్ల-1 బొగ్గు గనులను కేటాయించినట్లు తెలిపారు.



## ఇరాన్‌పై దాడి చేస్తే ‘ప్రాంతీయ యుద్ధం’

ఈ నేపథ్యంలో ఇరాన్ సైతం హర్మూజ్ జలసంధిలో ఆది, సోమవారాల్లో వ్యూహాత్మక సైనిక కసరత్తు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ కసరత్తు సమయంలో తమ యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలకు ముప్పు కలిగించే ధోరణిని అనుసరిస్తే ఊరుకునేది లేదని అమెరికా సైనిక కేంద్ర కమాండ్ హెచ్చరించింది. మరోవైపు

## గెలవక ముందే రౌడీయిజం చేస్తే గెలిచాక రాక్షస రాజ్యం చేస్తారా...?

మొదటి పేజి తరువాయి

ఎన్నికలు అంటే ప్రజల తీర్పు పొందే ప్రక్రియ; ఆ ప్రక్రియలో భయానికి చోటుండకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సామాజికంగా చూస్తే, ఇలాంటి బెదిరింపుల రాజకీయ సంస్కృతి యువతపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. రాజకీయాల్లోకి రావాలంటే ధైర్యం కన్నా భయం ఎక్కువ కావాలన్న భావన ఏర్పడితే, సామాన్య ప్రజలు రాజకీయాల నుంచి దూరం అయ్యే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అధిపతులు అన్న మూలసిద్ధాంతాన్ని ఈ తరహా పరిణామాలు దెబ్బతీస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు. రామగుండంలో జరుగుతున్న ఈ రాజకీయ పరిణామాలు ఒక ప్రశ్నను లేవనెత్తుతున్నాయిగెలిచే సత్తా లేక బెదిరింపులా? లేక ఓటమి భయంతో భయపెట్టే ప్రయత్నాలా? అన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన చోట బెదిరింపుల మాటలు వినిపించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నది సామాజిక వర్గాల ఏకగ్రీవ అభిప్రాయం. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎన్నికల పోటీలు న్యాయంగా, భయరహితంగా సాగాల్సిన అవసరం ఉందని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. రాజకీయాల్లో శత్రుత్వం ఉండవచ్చు కానీ అది ప్రజా ప్రయోజనాల కోసం ఆలోచనల పోరాటంగా మారాలి తప్ప, వ్యక్తిగత భయభ్రాంతులకు దారి తీయకూడదన్న సందేశం రామగుండం పరిణామాల ద్వారా స్పష్టమవుతోంది. పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఎన్నికలు రోజు రోజుకూ ఉత్కంఠగా మారుతున్నాయి. రామగుండం కార్పొరేషన్ 1వ వార్డులో బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మహిళను, ఆమె కుటుంబాన్ని బెదిరింపులకు గురిచేసి నామినేషన్ ఉపసంహరణ చేయించిన ఘటన తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనపై బాధితురాలు స్టేట్ ఎలక్షన్ కమిషనర్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు రమా బిశ్వాస్ భర్త పంకజ్ కుమార్ బిశ్వాస్. ఆమె ప్రస్తుతం ఎన్టీపీసీ పరిధిలోని ఇందిరమ్మ క్యాంప్‌లో నివాసం ఉంటున్నట్లు తెలిపింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 1వ వార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయాలనే ఉద్దేశంతో ఆమె నామినేషన్ దాఖలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలోనే తమపై తీవ్ర ఒత్తిళ్లు మొదలయ్యాయని, రాజకీయ ప్రత్యర్థుల నుంచి మాత్రమే కాకుండా పోలీసుల పేరుతో కూడా బెదిరింపులు ఎదురయ్యాయని ఆమె ఆరోపించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఫిబ్రవరి 2వ తేదీ మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో ఎన్టీపీసీ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు ఆమె భర్త పంకజ్ కుమార్ బిశ్వాస్‌ను, ఆయన పనిచేస్తున్న ఎన్టీపీసీ కాంట్రాక్ట్ యాజమాన్యం ద్వారా పిలిపించారని తెలిపింది. అక్కడికి వెళ్లిన అనంతరం, పోలీస్ అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తూ “నీ మీద గంజాయి కేసు పెడతాం, జైలుకు వెళ్లాలా లేక నామినేషన్ విత్‌డ్రా చేసుకుంటావా” అంటూ బెదిరించినట్లు ఆరోపించింది. ఈ మాటలతో భర్త తీవ్రంగా భయపడ్డాడని, కుటుంబ భవిష్యత్తుపై ఆందోళనకు గురయ్యాడని ఆమె పేర్కొన్నారు. ఇదే సమయంలో, 1వ వార్డుకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థికి అనుచరులుగా చెప్పుకునే మడివెల్లి మల్లేష్ అనుచరులు కూడా తన భర్తను బెదిరించారని ఫిర్యాదులో ఉంది. నువ్వు ఒక్కడివే డ్యూటీకి వెళ్లి వస్తావు, మార్గమధ్యంలో ఏదైనా జరిగితే నీకు ఎవరూ ఉండరు” అంటూ తీవ్రంగా హెచ్చరించారని, ఈ బెదిరింపులు తమ కుటుంబాన్ని మరింత భయాందోళనలకు గురిచేశాయని ఆమె వివరించారు. ఇక్కడితో ఆగకుండా, తన వద్దకు ఒక వ్యక్తిని పంపించి తన చిన్నపిల్లాడైన కుమారుడిని కూడా ప్రస్తావిస్తూ “నామినేషన్ విత్‌డ్రా చేసుకోక పోతే అప్పుడు చూస్తాం”అంటూ బెదిరించారని బాధితురాలు ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో తీవ్ర ఒత్తిడి, భయభ్రాంతుల మధ్య తనతో బలవంతంగా వీడియో స్టేట్‌మెంట్ రికార్డు చేయించారని, అనంతరం రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి తీసుకెళ్లి పలు పత్రాలపై సంతకాలు చేయించి నామినేషన్ ఉపసంహరణ చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము ఈ విషయం గురించి తమ పార్టీకి చెందిన నాయకులకు చెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ, “మీ కుటుంబం అంతు చూస్తాం, ఇక్కడ ఎలా బతుకుతారో చూస్తాం” అంటూ మరింత తీవ్రంగా బెదిరించినట్లు ఆమె ఆరోపించారు. దీంతో తమకు, తమ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా భర్తకు ప్రాణహాని ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే హక్కును కాలరాస్తూ, భయభ్రాంతులకు గురిచేసి నామినేషన్ ఉపసంహరణ చేయించడం రాజ్యాంగ విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనపై పెద్దపల్లి జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగాల్సి ఉండగా, ఇలా అభ్యర్థులను బెదిరించడం, నామినేషన్ ఉపసంహరణకు బలవంతం చేయడం ఎన్నికల నైతిక విలువలకు విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా పోలీస్ అధికారుల పేరుతో బెదిరింపులు జరిగాయన్న ఆరోపణలు మరింత సంచలనంగా మారాయి. బాధితురాలి ఫిర్యాదు నేపథ్యంలో స్టేట్ ఎలక్షన్ కమిషన్, డీజీపీ ఈ వ్యవహారంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. ఎన్నికల ప్రక్రియలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో ఈ ఘటన రాజకీయ వేడిని మరింత పెంచింది.

## తెలుగు రాష్ట్రాలకు ‘గేమ్ ఛేంజర్‘ గా హైస్పీడ్ రైళ్లు- హైదరాబాద్ నుంచి 2గంటల్లోనే!

మొదటి పేజి తరువాయి

ఇందుకోసం బంగాల్‌లోని 40 కి.మీ వ్యూహాత్మక కారిడార్‌లో భూగర్భ రైల్వే ట్రాకులను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని ఆయన అన్నారు. ఈ కారిడార్ ఈశాన్య భారత దేశాన్ని దేశంలోని మిగిలిన ప్రాంతాలతో అనుసంధానిస్తుందని చెప్పారు. “ఈశాన్య రాష్ట్రాలను భారత్ ప్రధాన భూభాగంతో కలిపే 40 కి.మీ వ్యూహాత్మక కారిడార్ కోసం ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయి. అక్కడ భూగర్భ రైల్వే ట్రాక్ లను నిర్మించడంతో పాటు, ప్రస్తుతం ఉన్న ట్రాక్ లను నాలుగు లైన్ల మార్గాలుగా మార్చడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. “

- అశ్వినీ వైష్ణవ్ , రైల్వేశాఖ మంత్రి

ఈ ప్రాజెక్టు వివరాలను ఈశాన్య సరిహద్దు రైల్వే (ఎన్ ఆర్ ఎఫ్ ) జనరల్ మేనేజర్ చేతన్ కుమార్ శ్రీవాస్తవ చెప్పారు. ఈ భూగర్భమార్గం బంగాల్ లోని తీన్ మైల్ హాట్ , రంగపాణి రైల్వే స్టేషన్ల మధ్య ఉంటుందని ఆయన తెలిపారు. భద్రత దృష్ట్యా ఈ భూగర్భ మార్గం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.

### హైస్పీడ్ రైలు కారిడార్స్ ఇవే

హైదరాబాద్ సహా ఏడు నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఆదివారం ప్రకటించారు. ప్రస్తుతం ముంబయి-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్, అనేక రాష్ట్రాలు, జిల్లాలను కలిపే తూర్పు, పశ్చిమ రవాణా కారిడార్ల పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా బంగాల్ లోని డాంకునీ, గుజరాత్‌లోని సూరత్ మధ్య కొత్త రవాణా కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. అలాగే కొత్త ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లు, రానున్న ఐదు సంవత్సరాల్లో 20 జాతీయ జలమార్గాల కార్యాచరణను ప్రతిపాదించారు. ‘పర్యావరణపరంగా సుస్థిర ప్రయాణికుల వ్యవస్థను ప్రోత్సహించేందుకు ఏడు హైస్పీడ్ రైలుకారిడార్లను అభివృద్ధి చేయబోతున్నాం. అవి నగరాల మధ్య గ్రోత్ కనెక్టర్లుగా ఉంటాయి. వీటిద్వారా ప్రధాన ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాల మధ్య అనుసంధానం పెరుగుతుంది. ఇవి ప్రయాణ సమయాన్ని కుదిస్తాయని, రోడ్డు మార్గం, ఇప్పటికే ఉన్న రైలు నెట్‌వర్క్‌లో రద్దీని తగ్గిస్తాయి.

## మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకొచ్చాయి

మొదటి పేజి తరువాయి

మేడారం జాతర ఏర్పాట్లలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. దావోస్ ఒప్పందాల ద్వారా వచ్చిన పెట్టుబడులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. “కేసీఆర్ నందినగర్ వస్తే అధికారికంగా 900 మంది పోలీసులను పెట్టారు. అనధికారికంగా ఆ సంఖ్య ఇంకా ఎక్కువే ఉంటుంది. హైదరాబాద్‌లో పట్టపగలే కాల్పులు, దోపిడీ ఘటనలు జరుగుతున్నాయి. యథేచ్ఛగా సహజ వనరుల దోపిడీ కొనసాగుతోంది. నల్లమలసాగర్ విషయంలో తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడుతున్నారు. రాష్ట్రానికి నష్టం జరుగుతోంది. సింగరేణి బొగ్గు కుంభకోణం అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్పష్టమైన సమాధానం లేదు. సీబీఐ, సిట్టింగ్ జడ్జి విచారణ కోరుతుంటే ఎందుకు వెనక్కిపోతున్నారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శాఖాపరమైన కమిటీ వేసి చేతులు దులిపేసుకున్నారు. ఈ వ్యవహారంలో సృజన్‌రెడ్డి కాల్ డేటా బయటకు తీస్తే అన్నీ బయటకు వస్తాయి. బీఆర్ఎస్ నిలదీస్తుంటే దృష్టి మరల్చేందుకు సిట్‌ల పేరిట విచారణలు చేస్తున్నారు. పైశాచిక ఆనందం కోసం కేసీఆర్‌ను



అంతసేపు కూర్చోబెట్టారు. ప్రజలకు ఒక్కొక్కటి అర్థమవుతున్నాయి.

ఒక్కొక్కటి తేలిపోతున్నాయి

ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదట్నుంచీ చెబుతున్న అబద్ధాలు ఒక్కొక్కటిగా తేలిపోతున్నాయి. మొదట వ్యాపార వేత్తలు, ఆ తర్వాత సినీ తారలు అన్నారు. ఇప్పుడు ఏమీ లేదని అంటున్నారు. ప్రభుత్వం ఇకనైనా పాలనపై దృష్టి పెట్టాలి. ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన ఖర్మ మాకేముందని కేసీఆర్ స్పష్టంగా చెప్పారు. ఇవాళ రేవంత్ రెడ్డికి సమాచారం ఎలా వస్తుందో.. నాడు కేసీఆర్ ప్రభుత్వానికి కూడా అలాగే వచ్చింది. కాంగ్రెస్ పెద్దలు ఇకనైనా అసత్య ప్రచారం మానాలి. సజ్జనార్ జడ్జి కాదు.. ఆయన తీర్పు ఇస్తే ఎలా? అక్రమం అన్నది అభియోగం మాత్రమే.. తేల్చాల్సింది కోర్టులు. బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఎక్కడికక్కడే జరుగుతుంది. పెద్ద సమావేశాలు, రోడ్ షోలు ఉండవు. మంచి ఫలితాలు సాధిస్తాం.

60 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం సాధించిందేంటి?

కేంద్ర బడ్జెట్‌లో పేదలు, రైతు కూలీలకు ఉపయోగపడే ఉపాధి హామీని కుదించారు. ఎరువుల రాయితీ, ఆహార రాయితీతో పాటు స్వచ్ఛ భారత్‌కు నిధులు కూడా తగ్గించారు. వ్యాక్సిన్లు, బల్క్ డ్రగ్స్, ఫార్మాకు హైదరాబాద్ కేంద్రం అయితే.. బయో ఫార్మా తయారీకి రూ.పది వేల కోట్లు కేటాయించి తెలంగాణకు రూ.10 కూడా కేటాయించలేదు. ఢిల్లీకి 60 సార్లు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి సాధించిందేంటి రెండు పార్టీల నుంచి 8 మంది చొప్పున ఎంపీలు గెలిచినా రాష్ట్రానికి కలిగిన ప్రయోజనం సున్నా. తెలంగాణకు భాజపా ఇచ్చేది ఇదేనాహై స్పీడ్ రైల్ కారిడార్ కేటాయించామని గొప్పగా చెబుతున్నారు. తెలంగాణ భౌగోళికంగా దేశానికి మధ్యలో ఉంది.. కారిడార్ హైదరాబాద్ మీదుగా వెళ్లక తప్పదు. ప్రత్యేకంగా ఇచ్చినట్లు చెప్పడం హాస్యాస్పదం” అని కేటీఆర్ అన్నారు.

## చీరపై కాదు బడ్జెట్‌పై దృష్టి పెట్టండి- ఇదే ప్రశ్న వారిని అడిగేవారా

మొదటి పేజి తరువాయి

తనకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. ఎందుకిలా ప్రశ్నలతో వేధిస్తున్నారు, ఒకవేళ బడ్జెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే దుస్తుల గురించి అడిగేవారా అని ప్రశ్నించారు. తాను ధరించే చీరను కూడా బడ్జెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారని మండిపడ్డారు. బడ్జెట్‌లో ఉన్న అంశాలు ఏమిటనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని, చీరలపై కాదని ఆర్థిక మంత్రి హితవుపలికారు. ఇలాంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం బడ్జెట్ ప్రవేశపెట్టిన సమయంలో నిర్మల కాంచీపురం చీరలో కన్పించారు. కొన్నినెలల్లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడంపై ఈసారి చర్చ జరిగింది.

### విద్యార్థులతో కేంద్ర మంత్రి సమావేశం

మరోవైపు 7-8 శాతం ఆర్థిక వృద్ధిని కొనసాగించడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇది పౌరులందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని, ముఖ్యంగా మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. 2026-27 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆదివారం దేశంలోని వివిధ ప్రాంతాల కళాశాల విద్యార్థులతో జరిగిన సమావేశంలో నిర్మలా సీతారామన్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఆర్థిక వృద్ధి బాగుంటే దాని ఫలాలు పౌరులందరికీ అందుతాయని చెప్పారు.

“ఆర్థిక వృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఆ స్థాయిని కొనసాగించాలి. మనం 7-8 శాతం వృద్ధి స్థాయిలో ఉండాలి. కాబట్టి నేను చేసే ప్రతి పని ఆ వృద్ధిని కొనసాగించడానికి ఉద్దేశించిందే అయి ఉండాలి. ఆర్థిక వృద్ధి ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఎక్కువ మందిని శ్రామిక శక్తిలోకి తీసుకువచ్చి ఉత్పాదకతను పెంచుతుంది. పాక్షిక నైపుణ్యం గల పాత్రల్లో మహిళల సంఖ్య పెరగడంలో ఇది ప్రతిబింబిస్తోంది.“

### నిర్మలా సీతారామన్ , కేంద్ర ఆర్థిక మంత్రి

అయితే, బోర్డు రూమ్‌ల్లో మహిళల ప్రాతినిధ్యం పరిమితంగా ఉండటంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆందోళన వ్యక్తం చేశారు. నిర్ణయాలు తీసుకోవడంలో ప్రభావితం చేయడానికి, ఇతరులకు ఆదర్శంగా నిలవడానికి ఎక్కువ మంది మహిళలు నాయకత్వ స్థానాలకు ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రగతి సాధించినప్పటికీ, ఇంకా చాలా చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. గత బడ్జెట్ నుంచి ఆరెంజ్ ఎకానమీ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగం) కోసం ప్రభుత్వం నిరంతరం విధానాలు, నిధులు, మద్దతును అందించిందని మంత్రి విద్యార్థులకు తెలియజేశారు. బడ్జెట్ తయారీ అక్టోబర్ చివరిలో లేదా నవంబర్‌లో పరిశ్రమ వర్గాలు, వ్యాపారాలు, ఆర్థికవేత్తలు, కార్మిక సంఘాలతో సంప్రదింపులు చేసి ప్రజాభిప్రాయాలు స్వీకరిస్తామని విద్యార్థులకు వివరించారు. వారి సూచనలను షార్ట్‌లిస్ట్ చేసి సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలతో చర్చించి వాటి అమలు కోసం ప్రయత్నిస్తామని



తెలిపారు. ఇలా అనేక సమీక్షలు, ముసాయిదా దశల తర్వాత, బడ్జెట్ ప్రసంగం ఖరారు అవుతుందని చెప్పారు. కాగా, బడ్జెట్ విధి విధానాలు, రూపకల్పన విషయాలను తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కొంతమంది విద్యార్థులకు అవకాశం కల్పించింది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలల నుంచి 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం ఎంపిక చేసిన విద్యార్థులు లోక్‌సభ గ్యాలరీ నుంచి ప్రత్యక్షంగా బడ్జెట్ ప్రసంగాన్ని వినే అవకాశాన్ని కల్పించారు. వీరు కర్తవ్య భవన్‌లోని ఆర్థిక మంత్రిత్వ శాఖను కూడా సందర్శించారు. ఈ క్రమంలోనే ఆర్థిక శాఖ పనితీరు, విధాన రూపకల్పన ప్రక్రియలు, అత్యున్నత స్థాయిల్లో ఆర్థిక నిర్ణయాలు ఎలా రూపొందిస్తారు? అమలు చేస్తారు? అనే విషయాలను ఆ విద్యార్థులు తెలుసుకోనున్నారు. పరిపాలనకు సంబంధమైన విషయాలపై విద్యార్థుల్లో అవగాహన తీసుకురావడానికి కేంద్రం ఈ వినూత్న నిర్ణయం తీసుకుంటున్నట్లు చెబుతున్నారు.

## కేసీఆర్ ను సిట్ విచారణ కోసం పిలిస్తే తప్పేంటి

నా ఫోన్, నా భర్త ఫోన్లు ట్యాప్ చేశారని అనుమానాలున్నాయి - సిట్ అధికారులు పిలిస్తే వెళ్లి విచారణకు సహకరిస్తా - సిట్ విచారణను తప్పుపడుతూ కేటీఆర్ మాట్లాడటం సరైంది కాదన్న కవిత

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండేళ్లవుతున్నా సిట్ విచారణ ముగింపునకు రావడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విచారణ త్వరగా పూర్తిచేసి దోషులకు శిక్ష పడేలా చూడాలని ఆమె కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. సిట్ విచారణలో ఏం జరిగిందో మాజీ సీఎం కేసీఆర్ చెబుతారని భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

మా ఫోన్లు ట్యాప్ చేశారనే అనుమానాలున్నాయి : సిట్ విచారణను తప్పుపడుతూ బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం సరికాదని, చట్టాలను అందరూ గౌరవించాలని కవిత అన్నారు. చట్టానికి సహకరించాలని పేర్కొన్నారు. గుంట నక్కలతో



కలిసి కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతోందన్న కవిత తన భర్త ఫోన్లు ట్యాప్ చేశారనే అనుమానాలున్నాయని చెప్పారు. సిట్ అధికారులు విచారణకు పిలిస్తే వెళ్లి సహకరిస్తానని స్పష్టం చేశారు.

సిట్ విచారణలో ఏం జరిగిందో కేసీఆరే చెబుతారని భావిస్తున్నా

ఇక్కడి ప్రజలను నిర్మల విస్మరించారు : కేంద్రంలోని బీజేపీ తీరు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఐఐఎం, నవోదయాలు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఇంకా ఇవ్వట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మెట్రో రైల్ ఫేజ్-2 గురించి బడ్జెట్‌లో ప్రస్తావనే లేదన్న ఆమె తెలుగింటి ఆడబిడ్డ నిర్మల తెలంగాణ ప్రజలను విస్మరించారని మండిపడ్డారు. ఏపీ పునర్విభజన చట్టంలోని అంశాలు 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని, రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. కొత్త ఎయిర్‌పోర్టులు, ఆర్ఆర్ఆర్‌ను పెండింగ్‌లోనే పెట్టారని ఆక్షేపించారు. రాష్ట్రప్రభుత్వం 47 అంశాల గురించి అడిగితే ఏమీ ఇవ్వలేదని, ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి రాష్ట్రానికి ఏమీ తేలేకపోవడం బాధాకరమన్నారు. దేశంలో విద్య, వైద్యానికి 1, 2 శాతమే నిధులు కేటాయించటం దారుణమని కవిత ఆక్షేపించారు.

# సంపాదకీయం

## నీకు ఎవరూ లేరు, ఇక భయం లేదు!

విరామ చిహ్నాలను తన్నిపారేసి, అవునూ కాదని నానుస్తూ, దీర్ఘంగా అర్థరాహిత్యాన్ని మోస్తూ పాకుతున్న వెయ్యి కాళ్ళ కీటకాల్లా కనపడతాయి కాఫ్కా వాక్యాలు (కానీ ఏ ఒక్క అక్షరమూ నిరర్థకం కాదు). పదం పక్కన పదాన్ని దీక్షగా కూర్చోపెట్టి, పాఠకుడి చుట్టూతానే వాడి ఆజన్మాంత కారాగారవాసాన్ని కడుతూ, వాణ్ణి ముట్టడించేందుకు పటిష్టంగా నిర్మాణమవుతున్న కోటలు అనిపిస్తాయి కాఫ్కా కథలు. తన అస్తిత్వం బందీ కాబడిందని గ్రహించటం మానేసిన మనిషి ఇష్టంగా ఇరుక్కుపోయి, సంతోషంగా ఇబ్బందిని అనుభవిస్తూ వస్తున్న శిక్షాగృహాల నమూనాలు కూడా ఆ కథలు. ఆ శిక్షాగృహాల గోడలను పగులగొట్టుకోవటానికి ఉపయోగపడే పదునైన గొడ్డళ్ళు కూడా ఆ కథలే. కాఫ్కా రచనలు పాఠకులను ఈ భూమ్మీంచి కాస్త ఎత్తులో ఉపరిభ్రమణం చేయిస్తూ మానవ జీవిత అస్తిత్వాన్ని, దాని నుండి విడివడి, కొంచెం పైనుండి గమనించేట్టు చేస్తాయి. "అదిగో! అది నీ బందీఖానా. నీవు అక్కడ బ్రతకవలసిందే, పై అప్పీలు చేసుకునే వీలు కూడా నీకు లేదనే తీర్పు ఇచ్చేశారు" అనే హెచ్చరికా చేస్తాయి. అయితే ఆ శిక్షను మోసుకుని ఇక్కడకు వచ్చిపడ్డ మనిషి ఏం చెయ్యాలి? మామూలుగా ఏం చేస్తుంటాడుట? తనకు విధించిన తీర్పును ఎదిరించే ప్రయత్నంలో రకరకాల వాదనలు చేస్తూ (ఏ "వాదమై"నా వీగిపోయేదే), తన వాదమే తన అస్తిత్వం అని చెప్పుకుంటుంటాడు. 'మెటమార్ఫసిస్' కథలో గ్రెగర్ సంసా యాంత్రిక జీవితంతో విసిగి, మానవుడిగా తన ఉనికి అర్థరహితం కాకూడదనుకున్న మెలకువ తెచ్చుకున్న కీటకంగా మేలుకుంటాడు. 'ద జడ్జిమెంట్' అనే కథలో జార్జ్ తన 'ఘశ్రీఅవఅుఫ్అశీఅ వేదన'కు మందుగా పని చేసేది వివాహమా, రచనా వ్యాసంగమా అనే సందిగ్ధతలో తలమునకలవుతుంటే, తండ్రి "ఏట్లో దూకిచావు" అనే తీర్పు ఇస్తాడు. 'ద ట్రయల్' నవలలో జోసెఫ్ కె. సాదాసీదా బ్యాంకు ఉద్యోగిగా గానుగ ఎద్దులా తలవంచి బతికేస్తుంటే చెయ్యని పాపానికి ఒకరోజు పొద్దున్నే కోర్టు మనుషులొచ్చి "నిన్ను అరెస్ట్ చేస్తున్నాం" అంటారు. 'ద కాసల్' నవలలో ఖ. మానవసంచారం, ఎటువంటి ఆఫీస్, ఏ పై అధికారీ లేని ఊరుకు లాండ్ సర్వేయరుగా బదిలీ చేయబడతాడు. ఇలా కాఫ్కా పాత్రలకు శిక్షలు పడుతుంటాయి, కానీ వారి నేరం ఏమిటన్నది వారికి ఎవరూ చెప్పరు. న్యాయం కోరుతూ ఎటు పోవాలో ఎవర్ని కలవాలో తెలియదు. అసలు న్యాయస్థానం ఎక్కడుందో దానికి ప్రవేశం ఎలానో తెలీక గిజగిజలాడతారు. కాఫ్కా సున్నితమైన మనసు మీద ప్రతి ప్రభావమూ అత్యంత గాఢంగా పడేది. తీవ్ర మనస్తత్వ చింతన చేసేవాడు కాబట్టి తనను తాను ఏ పక్షపాతం లేకుండా విశ్లేషణ చేసుకునేవాడు. ఈ కారణంతోనే నిజజీవితంలోని సంఘటనలను, వ్యక్తులను కాఫ్కా ఉన్నదానికంటే చాలా తీక్షణంగా కథల్లో చిత్రించాడు. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను అని కాఫ్కా చెప్పినపుడు, "ఆ పిల్ల కుచ్చుల జాకెట్ ఏదో వేసు కొని ఉంటుంది, ఆ యూదు ఆడవాళ్ళ వేషాలివన్నీ. నీవు వెంటనే పడిపోయి ఆ పిల్లతో పెళ్లి అనేస్తున్నావు" అన్న తండ్రి మాట, 'ద జడ్జిమెంట్' కథలో "ఏట్లో మునిగి చావు" అయింది. కఠినుడైన కథలోని తండ్రి నిజానికి కాఫ్కా స్వంత అంతరంగమే. వాస్తవ జీవితంలోని ప్రేరకాలను "ఇవి అసంబద్ధం" అనిపించే తీవ్రతతో రచనలోకి తేవడమే కాఫ్కా క్రాఫ్ట్. ఆ ప్రేరకాల ప్రభావాన్ని పెను బూతద్దంలో చూపిస్తూ భయోపేతంగా నిలబెడుతూనే, మరోవైపు ఇది కేవలం పీడకల అని రద్దు చేయడం కాఫ్కా కళ. అతని కథల్లోని వివిధ పాత్రలన్నీ తన అంతఃచేతనలోంచి వచ్చినవే. నేరభావన, తిరగబడాలనే తత్త్వం మనిషి అంతఃకరణ అనే నాణానికి ఇరుముఖాలుగా చూపిస్తాడు. "నేను ఏ పాపం ఎరుగను అని ఎప్పుడూ అనుకోకు", "దేవుడి చికాకుకు రూపాలం మనం, మనకు నిష్కృతి లేదు", ఈ రెండూ కాఫ్కా వాక్యాలే. సగటు మనిషికి న్యాయం ఎంత అలభ్యమో 'బిఫోర్ ద లా' అనే కాఫ్కా స్కెచ్‌లో ఉంది. న్యాయగృహం ఎదుట ఒక కాపలావాడు నిల్చునుంటాడు. ఒక మనిషి అక్కడకు వచ్చి నన్ను లోపలికి వెళ్ళనివ్వు అంటాడు. ద్వారపాలకుడు "ఇప్పుడు కాదు" అంటాడు. అలా ఏళ్ళతరబడి పదే పదే ద్వారపాలకుడిని "నేను లోపలకు పోవచ్చా? పోవచ్చా?" అని అడుగుతునే ఆ పాత్రకు వార్థక్యం, అంతిమ ఘడియలు వచ్చేస్తాయి. చివరకు చుట్టూ చీకటి పడిపోయింది అని మూసి ఉన్న ఆ ద్వారపు సందులోంచి ఇవతలకి కనపడుతున్న వెలుగు వల్ల తెలుస్తుంది. వంగిపోయి క్షీణించిన ఆ మనిషి కాపలావాడిని అడుగుతాడు, "ఇక్కడ లోపలికి అనుమతి అడుగుతూ నేను తప్ప ఇంకెవరూ ఎందుకు రాలేదు?" అని. ఈ ముసలోడు మరో అరక్షణంలో ఎలాగూ చనిపోతాడని దయతలచి ఆ కాపలావాడు, "ఈ ద్వారం ఉన్నది కేవలం నీకోసం మాత్రమే, మరెవరూ ఇక్కడకు వచ్చే అవకాశం లేదు, కానీ నీవు ఈ తలుపులు దాటే వీలు లేదు, నిన్ను అనుమతించే అధికారం నాకూ లేదు," అని ఆ ముసలి చెవిటి చెవిలో గట్టిగా అరిచి చెప్తాడు.

# సంస్కరణలకు... సంప్రదింపుల మార్గమే మేలు

సహకార బ్యాంకులు- చిన్న పట్టణాలు, నగరాల పరిసరాల్లో పొదుపరులు, వ్యాపారులకు నమ్మకమైన నేస్తాలు. రాష్ట్ర స్థాయిలో సహకార చట్టాల ద్వారా ఏర్పడిన బ్యాంకులివి. ఇప్పుడు వీటి నియంత్రణపై పోటీ నెలకొనడం గమనార్హం. పంజాబ్, మహారాష్ట్ర సహకార (పీఎంసీ) బ్యాంకు ఖాతాదారుల నిధులను ఓ దివాలా తీసిన స్థిరాస్తి కంపెనీకి మళ్లించిందనే ఆరోపణ వచ్చినప్పటి నుంచి సహకార బ్యాంకులపై రిజర్వు బ్యాంకు నియంత్రణ పెరిగింది. బ్యాంకుల నియంత్రణ చట్టానికి 2020లో చేసిన సవరణలతో సహకార బ్యాంకులపై రాష్ట్రాలకన్నా కేంద్రానిదే పైచేయిగా మారింది. రాజ్యాంగం సమాఖ్య వ్యవస్థకు అగ్రాసనం వేసిందని, తదనుగుణంగా సహకార సంఘాలను రాష్ట్రాల జాబితాలో చేర్చిందని సుప్రీంకోర్టు ఇటీవల పార్లమెంటుకు స్పష్టం చేసింది. దీంతో ఆర్థిక వ్యవహారాలపై కేంద్రానికే ఆధిక్యం ఉన్నా- సహకార సంఘాలు, బ్యాంకులు రాష్ట్రాల నియంత్రణలో ఉండటం ప్రజాస్వామ్య లక్షణమని తేలుతోంది. దీన్ని కాపాడుకోవడం చాలా అవసరం.

రెండింటి అదుపులో...

రాజ్యాంగం ఏడో షెడ్యూలులోని 246వ అధికరణం శాసనాధికారాలను కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలుగా విభజించింది. కేంద్ర జాబితాలోని అంశాలపై చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఉండగా, రాష్ట్రాల జాబితాలోని అంశాలపై శాసనసభలు శాసనాలు చేయవచ్చు. ఉమ్మడి జాబితాలోని అంశాలపై కేంద్ర, రాష్ట్రాలు రెండూ చట్టాలు చేయవచ్చు. బ్యాంకింగ్ కేంద్ర జాబితాలో ఉండటం వల్ల బ్యాంకులపై నియంత్రణాధికారం రిజర్వు బ్యాంకుకే ఉంటుందని 45వ ఎంట్రీ పేర్కొంటోంది. రాష్ట్రాల జాబితాలోని 32వ ఎంట్రీ సహకార సంఘాలపై నియంత్రణను పూర్తిగా రాష్ట్రాలకే దఖలు పరుస్తోంది. దీనివల్ల దశాబ్దాలుగా బ్యాంకింగ్, సహకార సంఘాల మధ్య సమతూకం నెలకొంది. కేంద్రం బ్యాంకింగ్ రంగ స్థిరత్వాన్ని కాపాడగా, రాష్ట్రాలు సహకార సంఘాల విశిష్ట గుర్తింపునకు భరోసా ఇచ్చాయి. పట్టణ సహకార బ్యాంకులపై మాత్రం కేంద్ర, రాష్ట్రాలు రెండింటికీ అదుపు ఉంటుంది. ఈ బ్యాంకులు ఆర్‌బీఐ పర్యవేక్షణలో బ్యాంకింగ్ నియంత్రణ చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలి. అదే సమయంలో వాటి సభ్యత్వం, ఎన్నికలు, విలీనాలు రాష్ట్రాల చట్టాలకు అనుగుణంగా జరుగుతాయి. 2011లో పార్లమెంటు ఆమోదించిన 97వ రాజ్యాంగ సవరణ సహకార సంఘాలను ఏర్పాటుచేసే హక్కును 19(1)సి అధికరణలో చేర్చింది. సహకార సంఘాలను స్వచ్ఛందంగా ఏర్పాటుచేయడం, వాటి స్వయంప్రతిపత్తి, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహణ వంటి అంశాలను పార్ట్ 9బీ ద్వారా చేర్చింది. కానీ 2021లో సుప్రీంకోర్టు దీన్ని కొట్టివేసింది. సగం రాష్ట్రాల అనుమతి లేకుండా సహకార సంఘాల అంశంపై పార్లమెంటు చట్టం చేయకూడదని సుప్రీం స్పష్టం చేసింది. కాబట్టి పార్ట్ 9బీ అనేక రాష్ట్రాల్లో విస్తరించిన సహకార సంఘాలకు మాత్రమే వర్తిస్తుంది. 2020 నాటి బ్యాంకింగ్ నియంత్రణ సవరణ చట్టం ప్రకారం సాధారణ బ్యాంకులతోపాటు సహకార బ్యాంకులూ రిజర్వు బ్యాంకు పరిధిలోకి వచ్చాయి. అవసరమైతే సహకార బ్యాంకుల బోర్డులను రద్దు చేసి పాలనాధికారులను నియమించడానికీ, సీఈవోలూ, డైరెక్టర్ల నియామకానికి అర్హతలు, నిబంధనలను రూపొందించి అమలు చేయడానికీ ఆర్‌బీఐకి అధికారం ఇచ్చారు. సహకార బ్యాంకుల్లో సామాన్యులు తమ డబ్బు దాచుకుంటారని, కుంభకోణాల్లో ఆ సొమ్ము పోతే ప్రజలు నష్టపోతారు కాబట్టి, దాన్ని నివారించడానికే రిజర్వు బ్యాంకుకు నియంత్రణాధికారం ఇవ్వాలని కేంద్రం భావిస్తోంది. బ్యాంకుల మీద రిజర్వు బ్యాంకుకు, సహకార సంఘాల మీద రిజిస్ట్రార్లకూ నియంత్రణాధికారం ఉండటం వల్ల తేడాలు వస్తున్నాయనీ, తప్పును ఎదుటివారి మీదకు నెట్టడం జరుగుతోందనీ కేంద్రం పేర్కొంది. సహకార బ్యాంకుల్లో కుంభకోణాలు జరిగితే అందరూ కేంద్రాన్ని ప్రశ్నిస్తారు తప్ప రాష్ట్రాలను కాదని గుర్తుచేస్తోంది. కాబట్టి లోపాల నివారణకు రిజర్వు బ్యాంకుకు నియంత్రణాధికారం ఇవ్వడం ముఖ్యమని పేర్కొంది. కానీ, దీనంతటి వల్ల సహకార బ్యాంకులపై పర్యవేక్షణాధికారం రాష్ట్రాల నుంచి రిజర్వు బ్యాంకుకు బదిలీ అవుతుందనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కేరళ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ వాదవివాదాలతో సహకార సంఘాల స్థాపన వెనక ఉన్న మూల లక్ష్యం దెబ్బతింటోంది. సహకార సంఘాలు ప్రజల పొదుపు మొత్తాలకు సంరక్షకులుగా, జవాబుదారీగా వ్యవహరించాలనేది నిర్వివాదాంశం. ప్రజల నిధుల విషయంలో కేంద్ర-రాష్ట్ర భేదాలకు తావులేదు. అదే సమయంలో సహకార సంఘాలు, సహకార బ్యాంకులు రాష్ట్ర చట్టాల కింద ఏర్పడిన సంస్థలన్న సంగతిని గుర్తించాలి. సహకార ఎన్నికలు, బైలాల మీదా కేంద్రం వివిధ నిబంధనల పేరుతో ఆధిపత్యం సాధిస్తే, అది రాష్ట్రాల పరిధిలోకి అడుగుపెట్టడమే అవుతుంది. దీన్ని సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టులు వ్యతిరేకిస్తున్నాయి.




అర్థం చేసుకోవాల్సిన విషయాలివి

సహకార సంఘాల సంస్కరణలకు కొన్ని నియమాలు పాటించడం మేలు. సహకార బ్యాంకుల్లో పెట్టుబడులు, వాటి ఆస్తులు, నష్ట భయాల వంటి అంశాలపై రిజర్వు బ్యాంకు నియంత్రణ మంచిదే. ఎన్నికలు, సభ్యత్వం వంటివి రాష్ట్రాల చట్టాల ప్రకారం నడవాలి. ఏ సంస్కరణ అయినా రిజర్వు బ్యాంకును సంప్రదించిన తరవాత రాష్ట్రాల చట్టాల ద్వారా జరగాలి. సహకార బ్యాంకులలో ఏ సంస్కరణ చేయాలన్నా కేంద్ర రాష్ట్రాలు సంప్రదించుకోవాలి. అవసరమైతే రాజ్యాంగం ఏడో షెడ్యూలును సవరించాలి. దీనికి రాజకీయ పార్టీలన్నీ కలిసిరావాలి. సహకార సంఘాలపై రాష్ట్రాలకు అదుపు ఉందనీ, సహకార సంఘాలు, బ్యాంకులకు స్వయంపాలన అధికారం ఉందని కేంద్రం గుర్తించి గౌరవించాలి. ప్రజల పొదుపు మొత్తాలను ఉపయోగించే తీరును పరిశీలించే అధికారం రిజర్వు బ్యాంకుకు ఉందన్న సంగతిని రాష్ట్రాలూ, సహకార బ్యాంకులూ అర్థం చేసుకోవాలి. ఇరుపక్షాలూ కలిసి సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలి.

# వికసిత్ భారత్ రోడ్ మ్యాప్..

సుస్థిరాభివృద్ధిని కొనసాగిస్తూ సంస్కరణలను పరుగులు పెట్టించే లక్ష్యంతో రూపొందించిన రోడ్ మ్యాప్ కేంద్రం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 9వ సారి ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ వికసిత్ భారత్ 2047 సాధనలో ముందడుగు.. గ్లోబల్ జియోపాలిటికల్ అస్థిరతల మధ్య దేశ ఆర్థిక వృద్ధిని నిలబెట్టేలా సంస్కరణాత్మక చర్యలు ఈ బడ్జెట్‌లో కొనసాగించారు. స్వాతంత్రానంతరం దేశ చరిత్రలో ఆదివారం రోజు బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి.

### భాగ్యనగరం ఏ డిజిటల్ హబ్..

బడ్జెట్లో మౌలిక సౌకర్యాలు కల్పన, రక్షణ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు. విద్య వైద్య రంగాలకి గత బడ్జెట్‌తో పోల్చుకుంటే కేటాయింపులు నామమాత్రంగా పెంచారు. నూతన జాతీయ విద్యా విధానం-2020కి అనుగుణంగా విద్యారంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేకపోయారు. ఖేలో ఇండియా మిషన్, కంటెంట్ క్రియేటర్ ల్యాబ్‌ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు తీసుకోవడం హర్షణీయం.

ఆదాయం కాదు.. సామర్థ్యాల విస్తరణే అభివృద్ధి!

టాక్స్ హోలిడే.. డేటా సెంటర్లు..

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, ప్రపంచ దేశాలతో పోటీ పడడానికి సెమీ కండక్టర్ల మిషన్ 2.0 ప్రతిపాదనలు దోహద పడుతాయి. ఈ డేటాసెంటర్ల ఏర్పాటు చేసే కంపెనీలకి ట్యాక్స్ హోలిడే ప్రకటించడం కీలక నిర్ణయం. టాక్స్ హోలిడే ప్రకటించడం వల్ల క్లౌడ్ స్టోరేజ్ కంపెనీలకు భారీ ప్రయోజనం చేకూరుతుంది.

వెండి ధర ఎందుకు పెరుగుతోంది?

పొదుపు వద్దు.. వినియోగం ముద్దు..

గత దశాబ్ద కాలంలో ప్రజల జీవన విధానాలను గమనిస్తే వారి జీవన ప్రమాణాలు పెరుగుతూ, క్రమంగా పొదుపు తగ్గుతూ, అప్పులు పెరుగుతూ వస్తున్నాయి. గతంలో ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకున్నప్పటికీ మన పొదుపు విధానాలు మాత్రమే మనలను కాపాడాయి. తక్కువ సంపాదించే వారి కన్నా, తక్కువ పొదుపు చేసే వారికే ఆర్థిక కష్టాలు వస్తాయి అని గాంధీజీ చెప్పిన మాటలు మనం గమనంలోకి తీసుకోవాలి. కానీ నూతన ఆదాయపన్ను చట్టం ద్వారా సేవింగ్స్ కన్నా వినియోగం పెంచడం ద్వారా మాత్రమే ఆర్థిక అభివృద్ధి సాధిస్తామని ప్రభుత్వం ఆశిస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

విస్తరణతో.. రెవెన్యూ చట్టాలపై ప్రభావం

### వేతన జీవులకు నిరాశ..

ప్రస్తుతం క్రెడిట్ కార్డులు, ఈఎంఐలు మధ్యతరగతి, వేతనజీవుల జీవితాల్లో భాగస్వామ్యం అయ్యాయి. నాణ్యమైన జీవనం కోసం వేతన జీవులు సహజంగా పన్ను మినహాయింపులను కోరుకున్నారు. కానీ వారికి ఈ బడ్జెట్‌లో నిరాశ మిగిలింది. సంస్కరణల ఫలితాలు సామాన్య జనాలకు పూర్తి స్థాయిలో అందడం లేదనే అభిప్రాయం నెలకొంది. నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గా మనం ఎదిగినప్పటికీ




ప్రజల జీవన ప్రమాణాల పెంపుకై ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల్లో గుణాత్మకత లోపించింది అనే అభిప్రాయం ఉంది.

స్టాక్ మార్కెట్లకు షాక్..

బడ్జెట్లో ఫ్యూచర్స్, ఆప్షన్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్ లావాదేవీ పన్ను (ఎస్‌టీటీ) పెంపును ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఫ్యూచర్స్, ఆప్షన్స్‌పై ఎస్‌టీటీని 0.05 శాతానికి పెంపు నిర్ణయం వల్ల స్టాక్ మార్కెట్లు షాక్ కు గురయ్యాయి. స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ చేసి ఫ్యూచర్లు, ఆప్షన్స్ సెగ్మెంట్లలో స్పెక్యులేషన్ నిరోధించడానికి కోసమే ఎస్టీటిని పెంచుతున్నామని ఆర్థిక మంత్రి ప్రకటించడానాని స్టాక్ మార్కెట్లో జీర్ణించుకోలేకపోయాయి. ఈ రోజు భారీ స్థాయిలో సూచీలు పతనమయ్యాయి. మార్కెట్లో స్పెక్యులేషన్ తగ్గించడానికి ఈ చర్య ఉపయోగపడుతుంది. చిన్న మదుపర్ల కోసం కార్పొరేట్ బై బ్యాక్ కొనుగోళ్లపై 22%, నాన్ కార్పొరేట్ల బై బ్యాక్ కొనుగోళ్లపై 30 శాతం పన్ను విధించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు.

మౌలిక సౌకర్యాలకు పెద్దపీట..

మౌలిక సౌకర్యాలు కల్పన అనుసంధానంకై ఏడు కొత్త హై స్పీడ్ రైలు క్యాడ్ కారిడార్ల ఏర్పాటు, 20 జాతీయ జలమార్గాల ఏర్పాటు, దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రజల జీవన విధానానికి ఎంతగానో దోహదపడుతుంది. దేశీయ సెమీ కండక్టర్లకై మిషన్ 2.0 ఏర్పాటు, బయో ఫార్మాను అంతర్జాతీయ హబ్‌గా మార్చే ప్రక్రియ ప్రపంచ దేశాల్లో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే ప్రక్రియలో కీలకమైన నిర్ణయం. 15,000 మాధ్యమిక పాఠశాలలు, 500 కళాశాలల్లో కంటెంట్ క్రియేటర్ ల్యాబ్‌ల ఏర్పాటు, ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్‌కు సాయం చేసేందుకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేశారు.

### తెలంగాణకు నిరాశే..

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులు జరుగుతాయని, కొత్తగా ఐఐఎం, నవోదయ కేంద్రీయ విద్యాసంస్థల ఏర్పాటు రాష్ట్రంలో జరుగుతుందని ఆశించిన తెలంగాణకు నిరాశే ఎదురయింది. ఎప్పటిలాగే ఎన్నికలు జరిగే రాష్ట్రాలకి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వడం ఈ బడ్జెట్‌లో కూడా కొనసాగింది. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి వంటి రాష్ట్రాల్లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆయా రాష్ట్రాలకి కేటాయింపులు పెరిగాయి. యువత నైపుణ్యాల పెంపు, చిన్న మధ్యతరగతి పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, టెక్స్‌టైల్ మెగా క్లస్టర్ జోన్‌ల ఏర్పాటు, మౌలిక వసతుల కోసం రిస్క్ ఫండ్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం..

# వెండి ధర ఎందుకు పెరుగుతోంది?

కొన్ని రోజుల క్రితం వరకు 10 గ్రాముల బంగారం ధరకు అటు ఇటు సమానంగా కిలో వెండి ధరలు ఉండేవి. అందుకే మనం ఎక్కువగా వెండిని పట్టించుకునేవాళ్లం కాదు. "ఎప్పుడైనా కొనచ్చులే" అనే ధీమాతో దీని విలువను తక్కువగా చూసే వాళ్లం. తనను తక్కువగా చూసిన వాళ్ల తిక్క కుదుర్చాలని డిసైడ్ అయిందనుకుంటా.. లక్షన్నర నుంచి జెట్ స్పీడ్‌లో రూ.4 లక్షలకు (కిలో వెండి) చేరి అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఇంతటితో అయిపోలేదు.. అసలు నేను తగ్గేదేలే, మీకు అందేదేలే అంటూ పెరుగుతూ పోతూనే ఉంది..

2026: వికసిత్ భారత్ రోడ్ మ్యాప్..

ఇంతకీ వెండి కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఇంత భారీగా పెరగటానికి కారణాలేమై ఉంటాయి? ఏముంది దీనికి కూడా ఆ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపే కారణం అనుకుంటున్నారా? అలాగే పెరుగుట విరుగుట కొరకే అన్నట్లుగా.. ట్రంప్ దిగిపోతే పెరిగిన ఈ ధరలు డమాల్‌మని పడిపోతాయని కలలు కంటున్నారా? అయితే ఇది మీకోసమే..

భాగ్యనగరం ఏ డిజిటల్ హబ్..

పారిశ్రామిక రంగాల్లో వాడకంతో..

కరోనా వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత ఏ రోగం వచ్చినా కరోనా వ్యాక్సిన్ వల్లే అన్నట్లుగా ప్రపంచంలో జరిగే ప్రతి చిన్న సమస్యకు డొనాల్డ్ ట్రంప్‌కు ఆపాదించటం మనకు అలవాటైపోయింది. కానీ నిజానికి వెండి ధరలు పెరగటానికి పలు ఆర్థిక, పారిశ్రామిక, గ్లోబల్ కారణాలు ఉన్నాయి. ఒకప్పుడు వెండిని ఎక్కువగా ఆభరణాలకు, దేవుళ్ల విగ్రహాలకు, గృహ అలంకరణాలకు, వంట పాత్రలుగా మాత్రమే వాడేవారు.. అంతకు మించి వేరే రంగంలో వెండికి అంత ప్రాధాన్యం ఉండకపోయేది. అయితే, ఇటీవల కాలంలో వెండిని పారి శ్రామిక రంగంలో విపరీతంగా వినియోగిస్తున్నారు. సౌర ప్యానెల్స్, మొబైళ్లు, కంప్యూటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, వైద్య పరికరాలు.. ఇలా తదితర వస్తువుల తయారీల్లో వెండిని బాగా వాడుతున్నారు. అందుకే డిమాండ్ పెరిగి ధరలు కూడా పెరుగుతున్నాయి.

ఆదాయం కాదు.. సామర్థ్యాల విస్తరణే అభివృద్ధి!




వెండి వాడకం ఎప్పటినుంచో ఉన్నా..

వెండిని పారిశ్రామిక అవసరాలకు వినియోగించడం 20వ శతాబ్దంలో ప్రారంభమైంది. 21వ శతాబ్దంలో మరింత పెరిగింది. 1930-50 మధ్య ఎలక్ట్రిసిటీ, టెలికమ్యూనికేషన్ కోసం, 1950-80 మధ్య ఎలక్ట్రానిక్స్, ఫోటోగ్రఫీ, రక్షణ రంగాలలో వాడారు. 2000 తర్వాత కంప్యూటర్లు, మొబైళ్లలో విస్తృతంగా ఉపయోగించారు.. ఇక 2010 తర్వాత సౌర ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, 5+ టెక్నాలజీ వలన డిమాండ్ ఎక్కువైంది. పారిశ్రామిక రంగాల్లో వెండికి ఇంత డిమాండ్ ఉండటానికి కారణం.. వెండి తక్కువ ధర, మంచి కండక్టివిటీ, తక్కువ ఆక్సిడేషన్, బ్యాక్టీరియా-వైరస్ నివారణ లక్షణాలతో ఉపయోగపడుతోంది. వేడిని వేగంగా పంపుతుంది. చాలా తక్కువ పరిమాణంలోనే మంచి ఫలితం ఇస్తుంది. పైగా వెండిని నాణ్యత తగ్గకుండా రీసైకిల్ చేసి మళ్లీ ఉపయోగిం చవచ్చు. ఈ కారణాల వల్ల వెండి ధరలు పెరిగాయి.

విస్తరణతో.. రెవెన్యూ చట్టాలపై ప్రభావం

అంతర్జాతీయ అనిశ్చితి..

ఇక అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడడం, ద్రవ్యోల్బణం పెరగడం, షేర్ మార్కెట్ పడిపోవటం, ప్రపంచ ఆర్థిక, రాజకీయ అస్థిరతలు వంటి కారణాలు ఇన్వెస్టర్లను 'సేఫ్ హేవెన్ (ఆర్థిక భద్రత)' బంగారం, వెండి వంటి విలువైన లోహాల్లో పెట్టుబడి పెడతారు. ఈ కారణంగా డిమాండ్ పెరిగి బంగారం వెండి ధరలు అమాంతం పెరుగుతాయి. మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. దేశాలు డాలర్ బదులు బంగారం, వెండి రూపంలో ట్రాన్సాక్షన్ చేసే యోచనలో ఉన్నాయి. దీంతో ప్రభుత్వాలు, పెద్ద పెట్టుబడి దారులు వెండి నిల్వలను పెంచుకుంటున్నారు. ఈ కారణాల వల్ల కూడా ధరలు అధికంగా పెరుగుతున్నాయి.

గనుల తగ్గుదల..

ఇక సరఫరా పరిమితులు కూడా వెండి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉన్నాయి. ఎందుకంటే.. వెండి నేరుగా గనుల ద్వారా లభించడం కష్టం. దీనిని జింక్, కాపర్ వంటి ఇతర లోహాల తవ్వకాల్లో ఉప ఉత్పత్తిగా వెలికి తీస్తారు. అయితే కొన్నాళ్లుగా పెద్ద గనుల తవ్వకాల ఉత్పత్తి తగ్గు తుండటం, కొత్త ప్రాజెక్టుల ఆలస్యం వంటి కారణాల వల్ల వెండి ఉత్పత్తి తగ్గుతోంది. సప్లై కన్నా డిమాండ్ ఎక్కువ అవ్వటంతో సాధారణ పెట్టుబడిదారులు మాత్రమే కాదు, ప్రభుత్వాలు, పెద్ద సంస్థలు కూడా వెండి నిల్వలను పెంచుకో వడానికి ప్రయత్నిస్తున్నాయి.

సురక్షిత పెట్టుబడి..

భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాలు, సౌర పవర్, ఇతర పరి శ్రమల్లో సబ్‌స్టిట్యూట్ వస్తే వెండి డిమాండ్ కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే, కొత్త గనుల తవ్వకాలు పెరగడం వల్ల సరఫరా పెరిగి ధరలు కొంత తగ్గవచ్చు.. అయితే, ఇది పూర్తి క్షీణతగా చెప్పలేం. అందుకు అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతం వెండి మీద పెట్టుబడి పెట్టడం, సేఫ్ పెట్టుబడిగా చూడవచ్చు..

# కోడలి అక్రమ సంబంధానికి మామ అడ్డు..

## నది రోడ్డు పై మామను తగులబెట్టిన కోడలు ప్రియుడు...



చెన్నై// ఫిబ్రవరి 02 (ఆకాంక్ష): కోడలి అక్రమ సంబంధానికి మామ అడ్డుగా ఉండడంతో అతడిని నడిరోడ్డులో తగలబెట్టిన సంఘటన తమిళనాడు రాష్ట్రం కడలూరు జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పన్రుటి ప్రాంతంలో రాజేంద్రన్ అనే అనే రైతు తన కుమారుడికి జయప్రియ అనే మహిళతో పెళ్లి చేశాడు. కొన్ని రోజుల క్రితం కుమారుడు చనిపోవడంతో జయప్రియ మరోక వ్యక్తి మణికందన్ తో అక్రమ సంబంధం పెట్టుకుంది. కోడలు వివాహేతర సంబంధం మామకు తెలియడంతో ఆమెను వ్యతిరేకించాడు. దీంతో ఇద్దరు మధ్య గత కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. మణికందన్ కూడా ప్రియురాలి మామ మందలించడంతో అతడిపై ఆగ్రహంతో రగిలిపోతున్నాడు. జనవరి 29న తన స్నేహితుడితో కలిసి బైక్ పై వెళ్తుండగా మణికందన్ తన అనుచరులతో కలిసి వారిని అడ్డుకున్నారు. రాజేంద్రన్ పై పెట్రోల్ పోసి తగలబెట్టాడు. మంటల్లో చిక్కుకున్న రాజేంద్రన్ ప్రాణభయంతో రోడ్డుపై పరుగుల తీశాడు. ఈ దృశ్యాలు సిసి కెమెరాల్లో రికార్డయ్యాయి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో రికార్డయ్యాయి. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. జనవరి 31 అతడు చికిత్స పొందుతూ చనిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. ప్రధాన నిందితుడు మణికందన్ తో పాటు కోడలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి....కాకుమాను జ్యోతి



హైదరాబాద్//ఫిబ్రవరి 02 (ఆకాంక్ష): మన ఆరోగ్యం మన చేతుల్లోనేఉన్నదని టాటా హెయిల్ మణి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు, ఫోస్టినా ఫౌండేషన్ జాతీయ చైర్ పర్సన్ కాకుమాను లూర్దు జ్యోతి అన్నారు.గాంధీ మెడికల్ కాలేజీ ఆవరణలో అలుమ్ని అసోసియేషన్, జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల జూ= శిక్షణ కార్యక్రమానికి ఆమె విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్తీ ఆహారం, కలుషితమైన వాతావరణం వలన కూడా వివిధ రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. మన ముందు జనరేషన్ వారు ఎలాంటి కల్తీ లేని ఆహారం తీసుకోవడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని, ఎక్కువకాలం పాటు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా జీవించారని వివరించారు. ప్రస్తుతం మనం కల్తీ ఆహారం తినడం, ఆరోగ్య పరంగా తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన పలు రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నామని చెప్పారు. ప్రస్తుత కాలంలో ప్రధానంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడే వారి సంఖ్య గణనీయంగా పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు.గుండెపోటుకు గురైన వారికి తక్షణమే జూ= చేయడం వలన మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించే వరకు బ్రతికించే అవకాశాలు ఉంటాయని అన్నారు. జూ= పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. జూ= పై ఉచిత శిక్షణ నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఆమె అభినందించారు.

# ఉమెన్ సివిల్ రైట్స్ అనే పేరుతో మహిళల లైంగిక దోపిడి..


## మహిళల అక్రమ రవాణ..

## పౌర హక్కుల ప్రజా సంఘం పీయూసీఎల్ ఆధ్యక్షురాలు జయవింధ్యాల...



హైదరాబాద్/ఫిబ్రవరి 02 (ఆకాంక్ష): హైదరాబాద్ ఉమెన్ సివిల్ రైట్స్ అనే స్వచ్ఛంద సంస్థ ను నడిపిస్తూ మహిళల లైంగిక, దోపిడి. మహిళల అక్రమ రవాణ లాంటి అనైతిక కార్యాక్రమాలు పాల్పడుతూన్న పాతబస్తి బాబానగర్కు చెందిన నిలోఫరోగంతో తమకు ప్రాణాహాని ఉందని భాధితులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం హైదరూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల ప్రజా సంఘం(పీయూసీఎల్) ఆధ్యక్షురాలు జయవింధ్యాల భాధితులు మహ్మద్ అమీర్ షరీఫ్, అబ్దులు వాసీమ్, అష్రఫ్ ఉన్నీసా, మహ్మద్ ఇబ్రహీంలతో కలిసి ఆమె మాట్లాడారు. ఉమెన్ సివిల్ రైట్స్ పేరిట సంఘం నడుపుతూ యువతులకు ఆశ చూపిస్తూ అరబ్ దేశాలతో పాటు ముంబాయ్, పూణే నగరాలకు తరలించి వ్యభాచార రాకేట్ నిర్వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రస్తుతం సదరు సంస్థ బండ్లగూడ తదితర ప్రాంతాలలో మహిళ సేవా పేరిట అమాయక మహిళలను మోసం చేస్తూ రహస్యంగ చట్టవిరుద్ధ కార్యకాలపాలకు పాల్పడుతుందని తెలిపారు. అయితే ఈ విషయంపై పోలీసులతకు సమాచారం ఉన్న వారు చూసిచుడనట్లు వ్యవహారిస్తు నిలోఫర్ బేగంకు వత్తాస్తు పలుకుతున్నారని తెలిపారు. ఆమె రహస్యలు తెలిసిన భాదితులను హాత్య చేసేందుకు ఆమె కుమారులు, అనుచారులతో కుట్ర పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమను హత్య చేసేందుకు రెక్కి చేస్తూ భాదితులను భయభ్రాంతులకు గురుచేస్తున్నరని తెలిపారు. ఈ విషయంపై స్థానిక కంచన్బాగ్ పోలీసులకు, ఇతర పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పాపన పోవడంలేదని వాపోయ్యారు. మహిళ సేవ ముసుగులో పాతబస్తీలో విస్తరిస్తున్న ఉమెన్ ట్రాఫికింగ్పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, అలగే ఉమెన్ ట్రాన్స్ఫోర్సు ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. నాలుగురు బాధితులకు ప్రాణాహాని ఉందని వారికి రక్షణ కల్పించాలని కోరారు. స్థానిక పోలీసు వ్యవస్థ దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఇక్బాలాఖాన్, హైమాద్, బాలకిషన్రావు, మహ్మద్ కాజా పాల్గొన్నారు

# నవీన్ శర్మకు జ్యోతిష్ వాస్తు బ్రహ్మ అవార్డు...



హైదరాబాద్/ఫిబ్రవరి 02 (ఆకాంక్ష): బండ్లగూడ నాగోల్ ఆనందనగర్ కు చెందిన శనగల నవీన్ శర్మ జ్యోతిష్ వాస్తు బ్రహ్మ అవార్డుకు ఎన్నికయ్యారు. ఈ అవార్డు ను ఆయనకు పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటీ లో ప్రదానం చేయడం జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు మార్చ్ 15,నిర్వహించే అవార్డుల కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# మంటగలిసిపోతున్న మానవీయ విలువలు...

## సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కన్నకూతునే కడతేర్చిన తండ్రి...




నిజామాబాద్//ఫిబ్రవరి 02 (ఆకాంక్ష): ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న మానవీయ విలువలు పూర్తిగా మంటగలిసిపోతున్నాయి. స్వార్థం కోసం మనుషులు ఎంతకైనా తెగిస్తున్నారు. స్వలాభం కోసం వివాహ బంధాలను, పేగు బంధాలను కూడా తృణప్రాయంగా వదిలేస్తున్నారు. నిలువెల్లా స్వార్థం నిండిన కొందరు మనుషులు కనిపెంచుకున్న తమ పిల్లలను కిరాతకంగా చంపడానికి కూడా ఏమాత్రం వెనుకాడటం లేదు.తాజాగా నిజామాబాద్ జిల్లాలో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి తాను సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కన్నకూతునే కడతేర్చాడు. వివరాల్లోకి వెళ్తే.. పాండురంగ అనే వ్యక్తి మహారాష్ట్రలోని కేరూరు సర్పంచ్‌గా పోటీ చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే అక్కడి నిబంధనల ప్రకారం ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తి సర్పంచ్‌గా పోటీ చేయడానికి అర్హత లేదు.కానీ పాండురంగకు మాత్రం ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఎలాగైనా సర్పంచ్‌గా పోటీచేయాలని నిర్ణయించుకున్న అతడి మనసులో దుర్బుద్ధి పుట్టింది. తన పెద్ద కూతురును చంపేస్తే ఇంకా ఇద్దరు పిల్లలే ఉంటారు కాబట్టి పోటీకి ఎలాంటి ఇబ్బంది ఉండదని.. కన్నబిడ్డ హత్యకు పథకం వేశాడు. పథకం ప్రకారం నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లికి పెద్దకుమార్తె ప్రాచీని తీసుకొచ్చాడు.కన్నతండ్రి వెంట తీసుకెళ్తున్నాడనే సంతోషంతో, తోడుగా ఉన్నాడనే ధైర్యంతో ఆ అమాయకురాలు అతడి వెంట వెళ్లింది. అక్కడ నిజాం సాగర్ కాలువలో నీళ్లను చూద్దామనే నెపంతో కాలువ ఒడ్డుకు తీసుకెళ్లాడు. తండ్రితో కలిసి ఆనందంగా నీటి పరవళ్లను చూస్తున్న ప్రాచీపట్ల తండ్రి నమ్మక ద్రోహం చేశాడు. ఆమెను అమాంతం కెనాల్‌లోకి తోసి ఇంటికి వెళ్లాడు. పోలీసుల దర్యాప్తులో నిందితుడు నేరం అంగీకరించడంతో అరెస్ట్ చేశారు.

# శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం లో ఘనంగా డా ఉమర్ ఆలీషా జన్మదిన వేడుకలు



హైదరాబాద్//ఫిబ్రవరి 02 (ఆకాంక్ష): శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి వారి 60వ జన్మదిన వేడుకలు హైదరాబాద్ పీఠం సభ్యులు కొంపల్లిలోని కండ్లకొయ్య గ్రామంలోని హనుమాన్ ఆలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి వారికి పీఠం సభ్యులు ఘన స్వాగతం పలికారు. తొలుత స్వామి వారికి కోలాటంతో స్వాగతం పలికి, ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతించి, పూలతో ఏర్పాటు చేసిన మార్గంలో స్వామిని సభ వద్దకు ఆహ్వానించారు. అనంతరం హనుమాన్ ఆలయ అర్చకులు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈశ్వర లింగానికి పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి వారితో ప్రత్యేక అభిషేకం చేయించి, పూజలు నిర్వహించి వేద ఆశీర్వాదాలు అందించారు. వేదికనలంకరించిన ఉమర్ ఆలీషా స్వామి పూర్వ పీఠాధిపతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. తదుపరి ఏర్పాటు చేసిన జన్మదిన కేకును స్వామి కట్ చేసి సభ్యులకు పంపిణీ చేశారు. కొంపల్లి పీఠం సభ్యులు పీఠంతో ఉన్న తమ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ జ్ఞాన చైతన్య సభకు సూర్యలత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సప్తమ పీఠాధిపతి రచించిన గీతం పీఠం సభ్యురాలు సన్నిబోయిన వరలక్ష్మి ఆలపించి సభికులను అలరింపజేసింది. పీఠం సభ్యుడు ఎస్.చిన్నబ్బాయి మాట్లాడుతూ గురుశిష్యుల అనుబంధం గురించి సభకు తెలియజేశారు. పీఠం సభ్యుడు గుర్రాల వెంకటేష్ మాట్లాడుతూ స్వామి వారికి సేవ చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి గురువారం ఆరాధన చేస్తూ ఉంటామని తెలిపారు. తాత్విక బాలవికాస్ చిన్నారి ప్రణీత్ గురుశిష్యుల ప్రేమతత్వం గురించి ముద్దు ముద్దుగా మాట్లాడిన మాటలు అందరినీ మంత్రముగ్దులను చేశాయి. చిన్నారి వర్షిణి పాడిన పాట అద్భుతంగా ఉందని అందరూ ప్రశంసించారు. తాత్విక బాలవికాస్ చిన్నారి భక్తుడు ఎలా ఉండాలి అని చెప్పిన విషయం పెద్దలను ఆలోచింపచేసింది. చిన్నారి మోక్ష చేసిన నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది. తాత్విక బాలవికాస్ చిన్నారులు ప్రదర్శించిన దృశ్యరూప నాటకం చూపరులను ఆకర్షించింది. పీఠం ఆస్థాన అవధాని యర్రంశెట్టి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జ్ఞాన తత్వం ద్వారా స్వామి ఆశీస్సులు పొందవచ్చని తెలిపారు. పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి వారి 60వ జన్మదినోత్సవం సందర్భంగా స్వామి వారి గురించి ప్రసంగించారు. పీఠం సభ్యులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి తాత్విక బాలవికాస్ చిన్నారులకు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం చిన్నారులకు ఎకో ఫ్రెండ్లీ పెన్నులను అందజేశారు. నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా జన్మదినం సందర్భంగా 60 సంవత్సరాల ఆయన జీవిత పయనంపై నిర్మించిన లఘుచిత్రాన్ని సభలో ప్రదర్శించారు. అనంతరం స్వామి వారికి భక్తులు పుష్ప గుచ్ఛాలను, పూల మొక్కలను, బహుమతులను అందజేశారు. భక్తులు ఉమర్ ఆలీషా స్వామి వారికి అందజేసిన సన్మాన పత్రాన్ని అవధాని యర్రంశెట్టి ఉమా మహేశ్వరరావు చదివి వినిపించారు. అనంతరం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి వారు మాట్లాడుతూ భక్తులకు స్వామి వారి యొక్క 60 సంవత్సరాల జీవిత కాలంలో జరిగిన పలు సంఘటనలు, విశేషాలు, అగాధాలను పంచుకున్నారు. స్వామి చేతుల మీదుగా హారతి ఇచ్చారు. భక్తులందరూ స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం, నాగులపల్లి, ఉప్పరగూడెం, ఇసుకపల్లి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జైలు నుండి విడుదలైన బాధితులకు అండగా ఉంటాం..

## న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు..

## కస్టోడియల్ టార్చర్ కి కారణమైన ఎస్సై,సీ.ఐ లను సస్పెండ్ చేయాలి



కొత్తపేట. ; కొత్తపేట మండలం గంటి గ్రామం లో కులాహంకార దాడికి గురై, అక్రమ కేసులతో జైలు పాలైన దళిత యువకులు రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి విడుదల య్యారు.ఈ సందర్భంగా దళిత, ప్రజా సంఘాల నాయకులు బాధి తులను,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులపైనే అక్రమ కేసులా? గాయపడిన దళిత యువకులకు అండగా నిల వాల్సిన యంత్రాంగం,నిందితుల కు కొమ్ముకాస్తూ బాధితులపైనే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంప డం అన్యాయమని విమర్శించా రు.నేడు జైలు నుండి విడుదలైన ప్పటికీ,వారిపై ఉన్న అక్రమ కౌంటర్ కేసులను ప్రభుత్వం తక్షణమే నిష్పక్షపాతంగా విచారణ జరిపి తొలగించాలని డిమాండ్ చేశారు. అమానుషమైన కస్టోడియల్ టార్చర్:పోలీసులు బాధితులను అదుపులోకి తీసుకున్న సమయం లో వారిపై జరిపిన భౌతిక దాడి (కస్టోడియల్ టార్చర్) అత్యంత దారుణమని,దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.దీని పై జ్యూడిషల్ ఎంక్వయిరీ కమిషన్ వేయాలని రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దీనికి కారణమైన ఎస్.ఐ.,సీఐ లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.దళిత యువకులకు పూర్తిస్థాయిలో న్యాయం చేకూరే వరకు,నిందితు లు శిక్షించబడే వరకు ప్రజా సంఘా ల ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసా గిస్తామని స్పష్టం చేశారు. ఐక్యంగా కదులుదాం దళితులపై జరుగుతు న్న ఇలాంటి దాడులను అరికట్టడా నికి సామాజిక శక్తులన్నీ ఏకం కావాలని,గంటి గ్రామం బాధితుల కు అండగా రాష్ట్రవ్యాప్త ఉద్యమా నికి వెనుకాడబోమని హెచ్చరించా రు.అనంతరం అంబేద్కర్ విగ్రహా నికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు ఈ పరామర్శ కార్య క్రమంలో బాధితుల కుటుంబ సభ్యులు,దళిత సంఘాల ప్రతిని ధులు పెద్ద సంఖ్యలో సామాజిక కార్యకర్తలు పాల్గొని బాధితులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ మోనిటరింగ్ కమిటీ మెంబర్ పుణ్యమంతుల రజిని,సిపిఎం జిల్లా కారెం వెంకటే శ్వరరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు,కేవీపీస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు, నల్లమిల్లి ఉప సర్పంచ్ విప్పర్తి రమణ,మాల మహానాడు జేఏసీ నాయకులు కోట హనుమంతు రావుస్థానిక ఎంపిటిసి సభ్యురాలు అంజలి,జంగా తనూజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వేదిక లో వచ్చిన ఆర్జీలను తక్షణం పరిష్కరించాలి.

## జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్.



అమలాపురం..; అర్జీదారుల సమస్యల పరిష్కారా నికై అధికారులు బాధ్యతయుతం గా పని చేసి ప్రజా సమస్యల పరి ష్కార వేదిక పనితీరు పట్ల విశ్వస నీయతను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్ట రేట్ నందు జిల్లాస్థాయిలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి డిఆర్ఓ.కె. మాధవి, డ్వామా పిడి మధుసూదన్ సమగ్ర శిక్ష ఏపీసి జి. మమ్మీ డిఎల్డిఓ రాజేశ్వరరావు అర్జీదారుల నుండి సుమారుగా 300 అర్జీలను స్వీక రించారు.ప్రజా సమస్యల పరిష్కా ర వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అందుతున్న ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి సమస్యలను వేగంగా సమర్థవం తంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించా రు.రెవెన్యూ సేవలతో పాటు ఇళ్లస్థ లాలు,ఇళ్ల మంజూరు,ఉపాధి, పెన్షన్ మంజూరు తదితరాలకు సంబంధించి అర్జీలు అందాయన్నా రు ప్రజల సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్యం వహించకుండా బాధ్య తాయుతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.ప్రతి అర్జీని లోతుగా పరిశీలించి,నిర్ణీత గడువులోగా పరిష్కరించి,తీసు కొన్న చర్యల వివరాలను అర్జీదారు లకు సవివరంగా తెలియజేస్తూ సంతృప్తి స్థాయిలను మెరుగుపర చాలని ఆదేశించారు.పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కోనసీమ జిల్లా ముందంజలో నిలిచేలా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలన్నారు. పీజీఆర్ ఎస్ లో అందిన ప్రతీ అర్జీని అధికా రులు సవాల్ గా తీసుకుని నాణ్య మైన పరిష్కారం చూపితే అర్జీదా రులు సంతృప్తి చెందుతారన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు,ఫిర్యా దుదారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను పూర్తి గా విని తక్షణమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదే శించారు.పీజీఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్ లలో ప్రజలు సమర్పించిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, క్షేత్రస్థాయిలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాలు అందించాలని సూచించారు.

# జాతీయ వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన లోక్ సత్తా....



హైదరాబాద్/ఫిబ్రవరి 02 (ఆకాంక్ష): ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ఉచితాల ప్రస్తావన లేకుండా ఆడంబరాలకు పోకుండా అభివృద్ధి పథం వైపు దృష్టి సారించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 2026-27వార్షిక జాతీయ బడ్జెట్ ప్రశంస నీయంగా ఉందని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు హర్షం వ్యక్తం చేశారు. అమెరికా ఆర్థిక విధానాలతో కుదేలవు తున్న దేశాలు ఒకవైపు రష్యా - ఉక్రెయిన్ ఇతర యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో కూడా దేశం 7% వృద్ధిని నమోదు చేయడం, జాతీయ స్థాయిలో వస్తోన్న ఆదాయంలో రాష్ట్రాలకు గతం 41% నుండి 54% పెంచడం, స్థానిక ప్రభుత్వాలకు గతం కంటే 20% నిధులు అదనంగా పెంచడం, జాతీయ ఆదాయంలో అప్పుల శాతం 5% వరకు తగ్గించడం, పెట్టుబడుల కింద 12.2 లక్షల కోట్లకు పెంచడం, మౌలిక సదుపాయల కల్పనకు 14లక్షల కోట్లకు పైగా కేటాయించడం, ప్రతీ జిల్లాలో బాలికలకు హాస్టల్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. విద్యా, ఆరోగ్య, ఉపాధి రంగాలకు అదనంగా నిధుల కేటాయించక పోవడం బాధగాకరంగా ఉందని ఆయన అన్నారు.

# జనగణలో కులగణన చేర్చకపోతే ఢిల్లీ గద్దె దించుతాం....



హైదరాబాద్// ఫిబ్రవరి 02 (ఆకాంక్ష): దేశవ్యాప్తంగా కులగనన చేపడతామని హామీ ఇచ్చి మాట తప్పితే దేశ వ్యాప్తంగా అగ్గి రాజేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ను తక్షణమే సవరించి ఓబీసీ కాలమ్ చేర్చాలి దేశవ్యాప్తంగా సమగ్ర కులగనన పై ప్రస్తుత బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల లో ప్రత్యేక చర్చ పెట్టాలి బీసీ కులగన చేయకపోతే 27 మంది ఓబీసీ కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ప్రస్తావనలే కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ప్రతులను చించి నిరసన తెలిపారు.

# సూర్యాపేట కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గపోరు..!

## టికెట్ రాలేదని పెట్రోల్ పోసుకొని కాంగ్రెస్ నాయకుడి ఆత్మహత్యాయత్నం



సూర్యాపేట//ఫిబ్రవరి 02 (ఆకాంక్ష): సూర్యాపేట జిల్లాలోని కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు భగ్గుమంటున్నది. మున్సిపల్ ఎన్నికలు సమీస్తున్న కొద్దీ ఆ పార్టీలో అసంతృప్త నేతలు తిరుగుబావుటాను ఎగరవేస్తున్నారు. తమకు టికెట్ కేటాయించకుంటే ఎలాంటి చర్యలకైనా సిద్ధమైని హెచ్చరిస్తున్నారు. తాజాగా ఓ నేత తనకు మున్సిపల్ ఎన్నిల్లో టికెట్ కేటాయిం చలేదనే ఆవేదనతో ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు.ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో కాంగ్రెస్ టికెట్ ఇవ్వలేదని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకుడు కోడి శివ యాదవ్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడ్డాడు. గత మున్సిపల్ ఎన్నికల్లో తనకు టికెట్ ఇవ్వకుండా వేరే వాళ్లకు ఇస్తే సపోర్ట్ చేశామన్నారు. కానీ, ప్రస్తుతం తనకు ఇవ్వాల్సి ఉండగా అలా కాకుండా రమేష్ రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

# సజ్జనార్ మీరు దర్యాప్తు బృందానికి చీఫ్ అనే సంగతి గుర్తుచేసుకోండి:కేటీఆర్



హైదరాబాద్/ఫిబ్రవరి 02 (ఆకాంక్ష): చట్టవిరుద్ధమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రశ్నించడం ముగిసింది' అని ఆదివారం రాత్రి సిట్ చీఫ్ సజ్జనార్ ప్రకటించడం వివాదాస్పదం అయ్యింది. సజ్జనార్ తీరును ఇప్పటికే మాజీ మంత్రి హరీష్‌రావు తప్పుపట్టారు. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సజ్జనార్ ప్రకటనపై అభ్యంతరం వ్యక్తంచేశారు.'కమిషనర్‌గారూ (సజ్జనార్‌ను ఉద్దేశించి) మీరే న్యాయమూర్తిగా, జ్యూరీగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లుగా కనబడుతున్నారు. దయచేసి మీరు దర్యాప్తు బృందానికి చైర్మన్‌గా ఉన్నారనే విషయాన్ని గుర్తుచేసుకోండి. ఫోన్ ట్యాపింగ్ కేసు చట్టవిరుద్ధమా, చట్టబద్ధమా..? అనేది చట్టపరంగా కోర్టు ద్వారా నిరూపణ కావాల్సి ఉంది' అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు.'ఇలాంటి తీవ్ర అభ్యంతరకరమైన ప్రకటనలను గౌరవ కోర్టులు పరిగణలోకి తీసుకుంటాయని, అందుకు తగిన చర్యలు తీసుకుంటాయని నేను ఆశిస్తున్నా' అంటూ ముగించారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు కేసీఆర్‌ను ఆదివారం నందినగర్‌లోని ఆయన నివాసంలో ఐదు గంటలపాటు విచారించారు. విచారణ ముగిసిన అనంతరం ప్రకటన చేస్తూ సజ్జనార్.. 'ఇల్లీగల్ ఫోన్ ట్యాపింగ్ కేసు' అని వ్యాఖ్యానించారు.

మీ ఆహారంలో ఇవి లేకుంటే

# ఎత్తు, బరువు సమస్యలు తప్పవట!

- నోబెల్ పురస్కార గ్రహీత అభిజీత్ బెనర్జీ - విటమిన్లు, ప్రొటీన్లు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచన



జనాభాలో రెండో అతిపెద్ద దేశం భారత్. ఇక్కడ సరైన తిండికే నోచుకోని వారు చాలామందే ఉన్నారు. ముఖ్యంగా, గర్భిణులు, బాలింతలు, అయిదేళ్లలోపు పిల్లలు దీని వల్ల ఎక్కువగా బాధపడుతున్నారు. అలాగే, సరైన ఆహారం అందక అర్ధంతరంగా తనువు చాలిస్తున్న పిల్లలూ ఎక్కువ. ఈ మరణాలకు పౌష్టికాహార లోపమే ప్రధాన కారణమని పలు అధ్యయనాలు సృష్టం చేశాయి. నోబెల్ పురస్కార గ్రహీత అభిజీత్ బెనర్జీ కూడా ఇదే చెబుతున్నారు. భారతదేశానికి పౌష్టికాహార లోపమే అతిపెద్ద సమస్య అని పునరుద్ఘాటిస్తున్నారు. మరి, ఈ పౌష్టికాహార లోపానికి ఎలా అధిగమించాలో, బెనర్జీ ఏం చెబుతున్నారో ఇప్పుడు చూద్దాం. ప్రజల ఆహారంలో ప్రొటీన్ల లోపం ఎక్కువగా ఉందని, దాని వల్ల ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదువుతున్నాయని అభిజీత్ బెనర్జీ చెబుతున్నారు. దేశ ప్రజలకు చౌకధరల దుకాణాల ద్వారా లభిస్తున్న బియ్యం, గోధుమలు సరిపోవని పేర్కొన్నారు. ప్రొటీన్లు, విటమిన్ల మిళితమైన పౌష్టికాహారాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా బడి పిల్లలకు గుడ్లు ఇవ్వడం వల్ల తక్కువ ఖర్చుతో పోషకాహారం అందించవచ్చని సూచించారు.

చిల్డ్రన్ ఇన్ ఇండియా 2025 నివేదిక ప్రకారం :

పోషకాహార లోపంతో పిల్లలకు ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ తగినంతగా అందట్లేదు. 35.5% పిల్లల్లో పెరుగుదల లోపాలు ఉన్నాయి. ఈ సమస్య పట్టణ ప్రాంతాల్లో 30.1%, గ్రామీణ ప్రాంతాల్లో 37.3% మందిలో ఉంటోంది. అలాగే, ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలు దేశ వ్యాప్తంగా 19.3% ఉన్నారు. 10-14 ఏళ్లలోపు పిల్లల్లో డి విటమిన్ లోపం 23.9 %, జింక్ లోపం 31.7% మందిలో ఉంది. 10-19 ఏళ్ల పిల్లల్లో ప్రీ డయాబెటిక్ 10.4 % ఉండగా, ఇప్పటికే మధుమేహం ఉన్నవారు 0.6 % మంది ఉన్నారు. రక్తంలో అధిక కొవ్వు 3.7% మందికి, బీపీ 4.9 % మందికి ఉంటోంది. 2025 గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో భారత్ 123 దేశాలలో 102వ స్థానంలో నిలిచింది. ప్రమాణాల ప్రకారం 25.8 స్కోరుతో భారతదేశం తీవ్రమైన ఆకలి స్థాయిని కలిగి ఉంది. చైల్డ్ వేస్టింగ్ :

ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలు సుమారు 18.7% ఉన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికంగా ఉంది. చైల్డ్ స్టంటింగ్ : వయస్సుకు తగ్గ ఎత్తు లేని ఐదేళ్ల లోపు పిల్లలు సుమారు 32.9% మంది ఉన్నారు. పోషకాహార లోపం : దేశ జనాభాలో దాదాపు 12% మందికి తగినంత కేలరీల ఆహారం లభించక పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. శిశు మరణాల రేటు : ఐదేళ్ల లోపు పిల్లల మరణాల రేటు 2.8 శాతంగా ఉంది ప్రధాని మోదీ మెచ్చిన పండు - ఈ 'మిరాకిల్ ఫ్రూట్ ' గురించి మీకు తెలుసా?

పోషకాహారం ఎందుకు అవసరం :

మానవుడి ఆరోగ్యం, అభివృద్ధిలో పోషకాహారం చాలా అవసరం. ఇది కేవలం ఆకలిని తీర్చడమే కాకుండా, శారీరక పెరుగుదల నుంచి మానసిక వికాసం వరకు ప్రతి దశలోనూ కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. మెరుగైన పోషకాహారం వల్ల శిశువు, తల్లి ఆరోగ్యం మెరుగుపడటం, బలమైన రోగనిరోధక వ్యవస్థలు, సురక్షితమైన గర్భధారణ, ప్రసవం, మధుమేహం, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదం తక్కువగా ఉండటంతోపాటు దీర్ఘాయువుతో ముడిపడి ఉంటుందని చెబుతున్నారు. ఈ క్రమంలో ఆరోగ్యవంతమైన పిల్లలు బాగా నేర్చుకుంటారని, తగినంత పోషకాహారం ఉన్నవారు ఎక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారని అధ్యయనం పేర్కొంది.

ప్రధాన కారణాలు :

ప్రస్తుతం భారతదేశం ఆర్థికాభివృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించి, ప్రజలందరికీ ఆరోగ్య సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ పోషకాహారాన్ని అందించడంలో మాత్రం ఇంకా వెనుకబడే ఉన్నట్లు వివిధ అధ్యయనాల్లో వెల్లడైంది. దీనివల్ల ఎదుగుదల లోపించడం, రక్తహీనత, తక్కువ బరువు లాంటివి సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఈ క్రమంలో నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే -5 నివేదిక ప్రకారం, ఇతర సామాజిక వర్గాలతో పోలిస్తే గిరిజన పిల్లలలో ఎదుగుదల లోపం, తక్కువ బరువు సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది.

పేదరికం, ఆర్థిక అసమానతలు :

దేశంలో ప్రజలకు సరైన ఆహారం అందడమే ప్రగతి సూచిక, కానీ, ప్రస్తుతం దేశంలో పేదవారు తమ ఆదాయంలో 40 శాతం ఆహారంపై ఖర్చు చేస్తుండగా, ధనవంతులు 60 శాతం వెచ్చిస్తున్నారని అభిజీత్ బెనర్జీ పేర్కొన్నారు. పేదలకు ఆదాయం పెరిగినప్పుడు పోషకాహారం కంటే ఆహారేతర వస్తువుల కొనుగోలు, ఇతర సౌకర్యాలకు ఎక్కువ మొత్తం ఖర్చు చేస్తున్నారని తెలిపారు.

గ్రామీణ, పట్టణ అసమానతలు :

గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో సాధారణంగా మెరుగైన పోషకాహార లభ్యత, అవగాహన ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు, పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలతో పాటు సరైన పారిశుద్ధ్యం, ఆహార సంరక్షణ సౌకర్యాలు ఉంటాయి. అలాగే, గ్రామాల్లో ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు లేకపోవడం, నిరక్షరాస్యత, సంప్రదాయ పోషకాహార పద్ధతులపై ఆధారపడటం లాంటి సవాళ్లు ఎక్కువగా ఉన్నాయి.

ప్రాంతీయ వైవిధ్యాలు :

కేరళ, తమిళనాడు లాంటి కొన్ని రాష్ట్రాలు బలమైన సంక్షేమ కార్యక్రమాలు, ప్రజారోగ్య వ్యవస్థలు కార్యక్రమాల అమలు ద్వారా పోషకాహార లోపాన్ని చాలా వరకు తగ్గించాయి. ఆర్థికంగా వెనకబడిన బిహార్, జార్ఖండ్, యూపీ లాంటి రాష్ట్రాల్లోని ప్రజలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.

లింగ అసమానతలు :

మన దేశంలో లింగ ఆధారిత వివక్ష కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఆడపిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఈ అసమానతలు బాలికల పోషకాహార, ఆరోగ్య సంరక్షణ అవసరాలను ప్రత్యేకంగా పరిష్కరించే కార్యక్రమాలు అవసరం.

ఇవి కూడా : జనాభా పెరుగుదల ఆహార వృథా సుస్థిరమైన వ్యవసాయ ఉత్పాదకత లేకపోవడం రాజకీయ అస్థిరత వాతావరణ మార్పులు ఆహారపదార్థాల ధరల పెరుగుదల

కరవులు, వడగాలులు, వరదలు లాంటి ప్రకృతి విపత్తులు ఆరోగ్య సమస్యలు : వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు లేకపోవడం రక్తహీనత ఆస్తమా బ్రాంకైటిస్ శారీరక బలహీనత, అలసట రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది ఎముకలు, దంతాల సమస్యలు దృష్టి సమస్యలు చర్మం, జుట్టు సమస్యలు థైరాయిడ్ సమస్యలు ఆత్మన్యూనత డిప్రెషన్ వ్యక్తిగతంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు : భోజనంలో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు ఉండేలా చూసుకోవాలంటున్నారు నిపుణులు. ప్రతిరోజూ తృణధాన్యాలు, పప్పు దినుసులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. తాజా పండ్లు, కూరగాయలు తీసుకోవాలట. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కూల్ డ్రింక్స్, అదనపు ఉప్పు ఉన్న పదార్థాలను తగ్గించాలని సలహా ఇస్తున్నారు. శరీరం హైడ్రేటెడ్ గా ఉండటానికి రోజుకు కనీసం 1.5 - 2 లీటర్ల నీరు తాగాలని పేర్కొంటున్నారు. ప్రొటీన్ల లభ్యత కోసం మాంసాహారులు గుడ్లు, చేపలు, మాంసంతో పనీర్, సోయా మొలకెత్తిన గింజలు, చిక్కుళ్లు ద్వారా తీసుకోవాలని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో కేవలం ఆహారమే కాకుండా, రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం లేదా నడవడం వల్ల తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణమై ఒంటికి పడుతుందట. అలాగే, రోజుకు 7-8 గంటలు గాఢ నిద్ర శరీర కణజాలాల మరమ్మత్తుకు, మెదడు ప్రశాంతతకు అవసరమవుతుందని వివరిస్తున్నారు.


పిల్లల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి :

పుట్టిన 1 గంటలోపు తల్లిపాలు ఇవ్వడం ప్రారంభిస్తే, నవజాత శిశువుకు ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుందని, నవజాత శిశువుల మరణాలను తగ్గిస్తుందని అధ్యయనం పేర్కొంది. పిల్లలకు 6 నెలలు ప్రత్యేకంగా తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువు, తల్లికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపింది.

అయోడిన్ ఉప్పు వాడితే పిల్లలకు సూక్ష్మ పోషకాలు అందడంతో పాటు, థైరాయిడ్ సమస్య తలెత్తదు. పిల్లలు తీసుకునే ఆహారంలో విటమిన్లు, మినరల్స్ , ప్రొటీన్లు ఉండేలా చూసుకోవాలి. ఇవి దృష్టిలోపం, అనీమియా నుంచి రక్షిస్తాయి. వ్యాధుల నుంచి చిన్నారులను సంరక్షించేందుకు వ్యాక్సిన్లు వేయించడం తప్పనిసరి. కనీసం ఒక డోస్ మూడు డోస్ ల పోలియో, ఒక డోస్ మీజిల్స్ టీకాలు తప్పనిసరి. ఆకలిని తీర్చడానికి ఆహార ధాన్యాలను అందించడం మాత్రమేకాదు, పోషకాహార లోపం తగ్గించడం అవసరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని అరికట్టవచ్చు. మహిళలకు సాధికారత కల్పించడం, వారిలో అవగాహన పెంపొందించడం ద్వారా కుటుంబంలో ఆరోగ్యకరమైన అలవాట్లను తీసుకురావచ్చు-అభిజీత్ బెనర్జీ, నోబెల్ పురస్కార గ్రహీత ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు : భారతదేశంలో పోషకాహార లోపాన్ని అరికట్టడానికి ప్రభుత్వం మిషన్ పోషణ్ 2.0, ×జణూ- సమగ్ర శిశు అభివృద్ధి సేవలు, పీఎం పోషణ్ లాంటి పథకాలను అమలు చేస్తోంది. ఈ క్రమంలో ఆకలిని తీర్చడానికి ఆహార ధాన్యాలను అందించడంతో పాటు పోషకాహార లోపం తగ్గించడం అవసరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని అరికట్టవచ్చు. మహిళలకు సాధికారత కల్పించడం, వారిలో అవగాహన పెంపొందించడం ద్వారా కుటుంబంలో ఆరోగ్యకరమైన అలవాట్లను తీసుకురావచ్చు. పోషకాహార అంతరంతో వ్యాధులు : పోషకాహారం అంతరాలతో పెరిగి పోతున్న జీవనశైలి వ్యాధులను అరికట్టేందుకు ఆరోగ్య సప్లిమెంట్లపై ప్రజలకు అవగాహన కల్పించాలని 2025-26 ఆర్థిక సర్వే పేర్కొంది. ఇందుకోసం ఆహార సంబంధిత సంస్కరణలను తేవాలని తెలిపింది. వైద్యపరంగా అందించే చికిత్సలకు ఎనర్జీ, పోషక పానీయాలు, ఒత్తిడి తగ్గించే సూత్రీకరణలు, బరువు తగ్గించే పానీయాలు సమానం కాదని ప్రజలకు అవకాశం కల్పించాలట! ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బంగారం.. అలంకరణే కాదు.. మహిళల జీవన మనుగడ.. సాధికారత కూడాను!

**ఇండియన్ కల్చర్‌లో 'బంగారం'ది కీలకపాత్ర. అందుకేనేమో ప్రపంచంలోని మొత్తం బంగారంలో భారతీయ మహిళలే సుమారు 11% సొంతం చేసుకున్నారు.**



ఏ నలుగురు మహిళలు కలిసినా వారిమధ్య ఎక్కువగా చర్చకు వచ్చే అంశాల్లో బంగారం (స్త్రశీశ్రీం) సబ్జెక్ట్ తప్పక ఉండే ఉంటుంది! గోల్డ్ బ్యాంగిల్స్, బంగారు జుంకాలు, అందమైన వడ్డాణం.. ఆకట్టుకునే నెక్లెస్.. మిల మిలా మెరిసే ముక్కు పుడకా.. ఇలా ఎన్నో రకాల డిజైనర్ గోల్డ్ జ్యువెల్లరీస్ గురించి ఆసక్తిగా మాట్లాడుకోవడం కామన్... బట్ వై..? అంటే.. భారతీయ మహిళలకు గోల్డ్ కేవలం అలంకరించుకునే లగ్జరీ వస్తువు మాత్రమే కాదు. అది ఆత్మగౌరవంతో, జీవన మనుగడతో ముడిపడి ఉంటున్నది. విద్య, వ్యాపారం, ఆరోగ్య సంరక్షణకు జీవనధారంగా నిలుస్తున్నది.

## అందమే కాదు.. ఆర్థిక వనరు

అందమైన ఆభరణాల రూపాన్ని సంతరించుకొని మహిళల్ని ఆనంద పారవశ్యంలో ముంచేయడమే కాదండోయ్.. బంగారం వారి జీవితాన్ని సక్సెస్ తీరాలవైపు మలుపు తిప్పుతుంది కూడా. ఆర్థికంగా నిలదొక్కుకోవడంలో, కుటుంబాలను సంరక్షించుకోవడంలో కీ రోల్ పోషిస్తుంది. ఆపద సమయంలో ఆదుకునే ఆర్థిక శక్తిగా మారుతుంది. అందుకే గోల్డ్ రేట్ పెరిగినా.. తగ్గినా ప్రత్యక్షంగానో, పరోక్షంగానే అది భారతీయ మహిళల జీవితాలను తప్పక ప్రభావితం చేస్తుంది. మీరు చూస్తూనే ఉన్నారుగా.. ఆ మధ్య సామాన్య ప్రజలకు అందనంత ఎత్తుకు దూసుకెళ్తూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ప్రస్తుతం కాస్త తగ్గుతూ వస్తుండటంతో ఎంతోమంది మగువల ముఖాలపై చిరునవ్వులు విరబూస్తున్నాయి. ఎందుకంటే.. జీవితంలో గోల్డ్ ఒక పవర్ ఫుల్ ఎమోషన్!

## భారతీయ మహిళలే గ్రేట్..


వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం.. ఇండియన్ కల్చర్‌లో 'బంగారం'ది కీలకపాత్ర. అందుకేనేమో ప్రపంచంలోని మొత్తం బంగారంలో భారతీయ మహిళలే సుమారు 11% (దాదాపు 24,000-25,000 టన్నులు) సొంతం చేసుకున్నారు. ఇది అమెరికా, జర్మనీ, స్విట్జర్లాండ్ వంటి దేశాల అధికారిక రిజర్వ్‌ల కంటే కూడా ఎక్కువని తెలిస్తే ఆశ్చర్యం కలగకమానదు. నిత్య జీవితంలో ఆర్థిక పరిస్థితులు, ఆత్మాభిమానం, ఆత్మగౌరవం, శుభకార్యాలు, సంప్రదాయాలు వంటి అనేక అంశాలతో ముడి పడి ఉండటమే ఈ బంగారు విలువకు భారత దేశంలో అంత క్రేజ్ మరి. ముఖ్యంగా వివాహాల సమయంలో ఇది స్త్రీ ధనంగా, తల్లుల నుంచి కుమార్తెలకు ఇచ్చే ఆస్తిగా, ఆర్థిక అనిశ్చితి సమయాల్లో లిక్విడిటీగా ఉపయోగపడుతుంది. అప్పులెక్కువైనప్పుడో, అర్జంట్‌గా డబ్బు అవసరమైనప్పుడో బంగారం ఉంటే.. ఆదుకుంటుందనే ధైర్యం.. ఆత్మ స్థైర్యానికేం కొదువలేదు భారతీయ నారీమణుల్లో.

## కుటుంబ ఎదుగుదలలో..

అప్పులు పుట్టనప్పుడు, ఆర్థిక సమస్యలు తలెత్తినప్పుడు, ఉద్యోగాలు ఊడినప్పుడు చేతిలో చిల్లి గవ్వలేకపోతే.. ఎవరూ ఆదుకోకపోతే.. ఆ ఇంటి మహిళ ఒంటిమీద బంగారమే దిక్కు అంటుంటారు పెద్దలు. ఇది వందకు వందశాతం నిజంగా నిజం.. కేవలం మహిళలకే కాదు. కుటుంబాల ఎదుగుదలకు సైతం బంగారం అవసర పడుతున్నది. వ్యాపారాలు ప్రారంభించడానికి, పిల్లల చదువులకు, పెద్దల వైద్య ఖర్చులకు సహాయపడుతున్నది. ఇక బ్యాంకులు లేదా ఫార్మల్ ఫైనాన్స్ సిస్టమ్‌లో పూర్తి యాక్సెస్ లేని మహిళలకు బంగారమే ఒక పోర్టబుల్, విజిబుల్ ఆస్తి అని చెప్పొచ్చు. గోల్డ్ లోన్స్ ద్వారా త్వరగా డబ్బు పొందడంలో ఇది సహాయపడుతుంది. దీనికి ద్రవ్య విలువ ఉంటుంది కాబట్టి అంత వాల్యూ మరి. జీవితంలో బంగారం కొనడం, ధరించడం ఒక అవసరం కావచ్చు. కానీ అది మాత్రమే పూర్తి జీవితం అని మాత్రం ఫిక్స్ అవ్వకండి అటున్నారు నిపుణులు. కుటుంబ జీవితం, ప్రేమానురాగాలు ఈ బంగారం కంటే కూడా విలువైనవని తెలిసినప్పుడు దాని నిర్వహణ, ప్రాధాన్యతల మధ్య సమతుల్యత, సాధికారత సాధ్యం అవుతుందని మహిళలు తెలుసుకోవాలి.

# నేచర్ ఒక నేచురల్ టెక్నాలజీ.. మనం ఏం నేర్చుకోవచ్చు..

**ప్రకృతి అనేది మానవులు యంత్రాలను డిజైన్ చేయడానికి ముందు నుంచే, లక్షలాది సంవత్సరాలుగా సహజమైన రీఫైండ్ ఇంటెలిజెంట్ సిస్టమ్‌ను కలిగి ఉంది.**



ఆధునిక సాంకేతికత వల్ల మానవులకు ఎన్నో సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. విప్లవాత్మకమైన మార్పునకు దారితీస్తున్నాయి. ఏఐ మొదలు కొని క్వాంటం టెక్నాలజీ వరకు శాస్త్రవేత్తలు ఎన్నో విషయాలను కనుగొన్నారు. అయితే వీటిని ఉపయోగించుకుంటూనే మనం ప్రకృతిని, వనరులను సైతం సంరక్షించుకోవాలి అంటున్నారు నిపుణులు. ఎందుకంటే.. నేచర్ ఒక నేచురల్ టెక్నాలజీ. అది లేకపోతే మానవులకు మనుగడ లేదు. మోడ్రన్ టెక్నాలజీ అవసరం లేకుండానే.. ప్రకృతి సహజ సిద్ధమైన సాంకేతిక జ్ఞానాన్ని, వనరులను ఎలా క్రియేట్ చేసింది? దాని నుంచి మనం ఏం నేర్చుకోవచ్చు? ఇప్పుడు తెలుసుకుందాం.

## తామర ఆకులు, పువ్వులు

ప్రకృతి అనేది మానవులు యంత్రాలను డిజైన్ చేయడానికి ముందు నుంచే, లక్షలాది సంవత్సరాలుగా సహజమైన రీఫైండ్ ఇంటెలిజెంట్ సిస్టమ్‌ను కలిగి ఉంది. దీని ద్వారా శక్తి, సామర్థ్యం, మనుగడకు సంబంధిత సమస్యలను పరిష్కరించే బయోమిమిక్రీని కలిగి ఉంది. ప్రకృతి నుంచి నేర్చుకోవడం ద్వారా పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, వనరుల సృష్టికి దోహదపడుతుంది. ఉదాహరణకు తామర పువ్వులు ఆకులు సెల్ఫ్-క్లీనింగ్ మెకానిజమ్‌తో సూపర్‌హైడ్రోఫోబిక్ సర్ఫేసెస్‌ను ప్రేరణగా నిలుస్తాయి. దీంతో నీటి తుంపరలు లేదా బిందువులు మురికిని తొలగిస్తాయి.

## కాక్టస్(ముళ్ల పొదలు) చెట్లు

బ్రహ్మ చెముడు వంటి ముళ్ల చెట్లు స్వతహాగా అద్భుతమైన వాటర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను కలిగి ఉంటాయి. ఏడారుల్లో వాటర్ కలెక్షన్, స్టోరేజ్ టెక్నాలజీలను ఇవి ప్రేరేపిస్తాయి. అలాగే అలోవెరా రిసోర్స్ స్టోరేజ్.. జెల్ వంటి పదార్థాలకు ప్రేరణగా నిలుస్తుంది. మష్రూమ్స్ లివింగ్ నెట్‌వర్క్స్ (మైసీలియమ్) ద్వారా బయోడిగ్రేడబుల్ మెటీరియల్స్, అలాగే సస్టైనబుల్ లెదర్‌ను సృష్టిస్తాయి. ఇది ఫ్యాషన్ అండ్ మెటీరియల్ సైన్స్‌లో ఉపయోగపడుతుంది.

## వెదురుతో వాటర్ ట్రీట్మెంట్


వెదురు చెట్ల శక్తి, ఫ్లెక్సిబిలిటీ అర్కిటెక్చర్ అండ్ మెటీరియల్స్‌లో లైట్‌వెయిట్ స్ట్రక్చర్స్‌కు స్ఫూర్తినిస్తాయి. ఇక మునగ చెట్లలోని వ్యవస్థలు ప్యూరిఫికేషన్ వాటర్ ట్రీట్‌మెంట్ టెక్నాలజీలను ప్రేరేపిస్తాయి. దీని విత్తనాలు నేచురల్ క్లీనర్స్‌గా పనిచేస్తాయి. ఆల్గే ఎనర్జీ ఫ్యాక్టరీలుగా ఫోటో సింథెసిస్ ద్వారా బయోఫ్యూయల్స్ అండ్ సోలార్ టెక్‌ను క్రియేట్ చేస్తాయి. సన్‌ఫ్లవర్స్ లైట్ ట్రాకింగ్ సోలార్ ప్యానెల్ ట్రాకర్స్‌ను ప్రేరేపిస్తాయి.

## సమర్థవంతమైన వ్యవస్థలు

ప్రకృతి సిద్ధమైన ఈ సిస్టమ్స్ ఎనర్జీ, మెటీరియల్స్, అర్కిటెక్చర్ అండ్ సస్టైనబిలిటీలో మోడరన్ సొల్యూషన్లను ప్రేరేపిస్తాయి. స్మార్ట్ ఇన్నోవేషన్లు నేలకు సహకరించి బలమైన, శుభ్రమైన మరింత రెసిలియంట్‌గా మారతాయని నిరూపిస్తాయి. ఈ బయోమిమిక్రీ ద్వారా మనం ప్రకృతి నుంచి నేర్చుకుని పర్యావరణ అనుకూల సాంకేతికతను అర్థం చేసుకోవడం, అభివృద్ధి చేయడం చేయవచ్చు. ఇది వృథాను అరికట్టడం, తగ్గించడం, సమర్థవంతమైన వ్యవస్థలను క్రియేట్ చేయడం, పర్యావరణ అనుకూలతను, సమతుల్యతను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది.

# పరీక్షల వేళ పిల్లలకు ఎలాంటి ఆహారం ఇవ్వాలి? - నిపుణుల కీలక సూచనలు!

**ఎగ్జామ్స్ టైమ్‌లో సరైన పోషకాహారం తీసుకోవాలంటున్న నిపుణులు - ఈ బెస్ట్ ఫుడ్స్ తీసుకుంటే ఎంతో మంచిదట!**



ఏడాదంతా చదవడం ఒకెత్తయితే, ఎగ్జామ్స్ టైంలో విద్యార్థులు చదవడం మరో ఎత్తు. పరీక్షలకు ప్రిపేర్ అయ్యే సమయంలో పుస్తకాలతో కుస్తీ పడుతూ తిండిపై అంతగా ఆసక్తి చూపించరు. టైంకి తినకపోవడం, అంతగా ఆకలేస్తే ఏదో ఒకటి తినేయడం వల్ల అనారోగ్య సమస్యలు కొనితెచ్చుకొనే అవకాశం ఉంటుందంటున్నారు పోషకాహార నిపుణులు. అందువల్ల, ఇలాంటి సమయంలో ఆహారం విషయంలో అస్సలు అజాగ్రత్త పనికిరాదని హెచ్చరిస్తున్నారు. ఒత్తిడి తగ్గించే ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని సూచిస్తున్నారు. ఈ క్రమంలో పది, ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం! చదవడం కెలరీలు ఖర్చయ్యే పనేం కాదు. కానీ అలసటతో కూడుకున్నదంటున్నారు నిపుణులు. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలను చూసుకుంటుండాలని చెబుతున్నారు. పరీక్షల హడవుడిలో పడి.. రోజుల పాటు కూర్చొనే ఉంటే బరువులో తేడాలొస్తాయని పేర్కొంటున్నారు. అందువల్ల మితంగా, అన్ని పోషకాలూ అందేలా ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు. మెదడు, న్యూరో ట్రాన్స్‌మీటర్లకు ఈ సమయంలో మేలైన మాంసకృతులు కావాలంటున్నారు నిపుణులు. పాలు, పెరుగు, పప్పుధాన్యాలు, సోయా గింజలు, నూనె గింజల్లో ఇవి లభిస్తాయని సూచిస్తున్నారు. పెసరట్టు, మినపట్టు, కుడుము, గుప్పెడు ఉడకబెట్టిన వేరుశనగలు, గుగ్గిళ్ళు, అలసందలు ఇవ్వొచ్చని సలహా ఇస్తున్నారు. మాంసాహారులు తక్కువ నూనెతో చేసిన గుడ్డు, ఆమ్లెట్, చికెన్, చేపలు రోజూ తినొచ్చని సూచిస్తున్నారు. ఈ టైంలో అన్నం తగ్గించాలని, లేదంటే నిద్ర వచ్చేస్తుందని చెబుతున్నారు. తక్కువ మోతాదులో ఆహారం తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. అన్నాన్ని ఒకపూటకు పరిమితం చేసుకొని, మిగతా వేళల్లో పొట్టుతో ఉన్న జొన్న, సజ్జ, గోధుమ రొట్టెలు లేదా దంపుడు బియ్యం వంటివి తీసుకుంటే బి కాంప్లెక్స్ కొరత ఉండదని సూచిస్తున్నారు. అలాగే, ఆకు, కాయగూరలకు ప్రత్యామ్నాయం లేదని తెలియజేస్తున్నారు.

ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచడానికి అరటిపండు, ఆపిల్, నారింజ, బొప్పాయి, జామ లేదా పుచ్చకాయ వంటి కాలానుగుణ పండ్లు ఇవ్వాలని ఖశ్రీశ్రీఅవసంఎఅవఅఎవం.ఎజూబ.వఎబ అధ్యయనం పేర్కొంది. ఆరోగ్యకరమైన ఆహారం, జీవనశైలిలో భాగంగా ఉన్నవాళ్లు పరీక్షల కోసం ప్రత్యేకంగా తినాల్సిన అవసరం లేదు. కానీ, సరైన పోషకాహారం తీసుకొని వాళ్లు పరీక్షల్లోనైనా కొంత మేరకు ఆహార అలవాట్లు మార్చుకుంటే మేలు. పోషకాహారమే ఆరోగ్యం, ఆనందం.. ఈ రెండూ ఉంటేనే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తారు. అలాగే, కెరియర్ లోనూ రాణిస్తారు - డాక్టర్ లతాశశి, పోషకాహార నిపుణులు ఒత్తిడిని తట్టుకొనేందుకు విటమిన్లు, క్యాల్షియం, మెగ్నీషియం ఎక్కువగా ఉండే నువ్వులు, అవిసె లడ్డూ, నట్స్, మరమరాలు, జొన్న పేలాలు, వేయించిన పుట్నాలు, బఠానీలు సాయపడతాయని వివరిస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులైతే.. టమాటా, కీరా, క్యారెట్‌తో పాటు మునగాకు, కరివేపాకు, గోంగూర, పుదీనా పొడులు తింటే మేలంటున్నారు నిపుణులు. రోజూ 300 మీా పాలు, పాల ఉత్పత్తులు తీసుకుంటే గ్లూకోమిక్స్, క్యాల్షియం తగినంత లభిస్తుందని పేర్కొంటున్నారు. మంచి నీరు పక్కనే ఉంచుకోవాలి. వేడి వల్ల శరీరం లవణాలు కోల్పోయి నీరసం, తలనొప్పి వస్తాయంటున్నారు నిపుణులు. ఎలక్ట్రాల్ లేదా నిమ్మకాయ నీటిని రోజులో రెండు సార్లు తాగాలని చెబుతున్నారు. చక్కెర వేసిన జ్యూస్‌లకు దూరంగా ఉండాలని తెలియజేస్తున్నారు. వీటికి బదులుగా నేరుగా పండ్లు తినాలని సూచిస్తున్నారు. ఎక్కువ నూనెలు ఉండే పూరీ, వడ, పులిహోర, బిర్యానీ లాంటి వంటి జోలికి పోవద్దని అంటున్నారు. వీటికి బదులుగా పెరుగన్నం, కూరగాయ కర్రీ, ఆకుకూర పప్పు బ్యాలెన్స్‌డ్‌గా ఉంటుందని చెబుతున్నారు. సాయంత్రం వేళ బ్రెడ్, గ్లాసు పాలు, అరటిపండు, జామ్ లేదా తేనెతో చపాతీ, చట్నీ, పొడులతో ఇడ్లీ ఇవ్వొచ్చని తెలియజేస్తున్నారు. మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ లో లేదా స్నాక్స్ టైంలో ఎగ్స్ ఇవ్వడం చాలా ముఖ్యం. ఎందుకంటే, ఇందులో విటమిన్ సి తప్ప అన్ని రకాల న్యూట్రిషన్స్ ఉంటాయి. ఇలాంటి న్యూట్రిషన్స్ లభించినప్పుడు హెల్తీగా ఉండటంతోపాటు బ్రెయిన్ ఫంక్షన్ కి కూడా చాలా ఉపయోగపడుతుంది. కిడ్నీ బీన్స్, బాదం, పిస్తా, జీడిపప్పు లాంటివి ఇవ్వాలి- శుభాంగి తమ్మళ్వార్, న్యూట్రిషనిస్ట్ పరీక్షలు ఉన్నన్ని రోజులు కాసిని ఉసిరి క్యాండీలనో, ఉప్పులో వేసిన ముక్కలనో దగ్గర పెట్టుకోమంటున్నారు నిపుణులు. పిల్లలకు అప్పుడప్పుడు ఇవ్వాలని చెబుతున్నారు. ఇవి మెదడుకి ఆక్సిజన్ పుష్కలంగా అందేట్టు చేసి పిల్లల్ని చురుగ్గా ఉంచుతాయని తెలియజేస్తున్నారు. హుషారుగా పరీక్షలు రాసేందుకు సహకరిస్తాయని వివరిస్తున్నారు. పరీక్ష సమయంలో చక్కెర ఉన్న చాక్లెట్‌లు, తక్షణ శక్తినిచ్చే గ్లూకోజ్ బిళ్లలు దగ్గర పెట్టుకోవాలని సలహా ఇస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## కొలనూరులో శివాలయ పునఃప్రతిష్టకు గ్రామస్తుల సన్నాహాలు....



ఓదెల//ఫిబ్రవరి 02 **ఆకాంక్ష** : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో ఉన్న పురాతన శివాలయం పునర్నిర్మాణ పనులు తుది దశకు చేరుకుంటున్నాయి. కాకతీయుల కాలంలో రాతితో నిర్మితమైన సాంబ సదాశివ ఆలయం కాలక్రమేణా పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ఆలయ సకలాలు కూలిపోయాయి. ఈ నేపథ్యంలో గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చందాల రూపంలో రూ.కోటి 20 లక్షలకు పైగా నిధులు సమకూర్చి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.సోమవారం ఆలయ పైకప్పు స్లాబ్ పనులను అధికారికంగా ప్రారంభించారు. కాకతీయుల కాలంలో నిర్మించిన శిల్పశైలిని ప్రతిబింబించేలా, పూర్తిగా రాతితోనే ఆలయాన్ని పునర్నిర్మించాలన్న గ్రామస్తుల సంకల్పంతో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆలయ నిర్మాణం చివరి దశకు చేరుకోవడంతో మరో మూడు నెలల్లో ఆలయ పునఃప్రతిష్టాపనోత్సవాలు నిర్వహించేందుకు గ్రామం మొత్తం సన్నాహాల్లో నిమగ్నమైంది.కొలనూరు గ్రామానికి చెందిన వివిధ పట్టణాలు, ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామస్థుల నుంచి కూడా విశేష స్పందన లభించింది. వారి సహకారంతో కోటి రూపాయలకుపైగా విరాళాలు సేకరించగా, ఆలయ పాలకవర్గం పర్యవేక్షణలో నిర్మాణ పనులు సక్రమంగా సాగుతున్నాయి. ప్రాచీన వారసత్వాన్ని కాపాడుతూ ఆలయాన్ని యథావిధిగా రాతితో పునర్నిర్మిస్తున్నందుకు గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మహత్తర కార్యానికి కృషి చేసిన ఆలయ పాలకవర్గ సభ్యులు, అర్చకులు, గ్రామస్తులను పలువురు అభినందిస్తున్నారు. మరో మూడు నెలల్లో జరగనున్న పునఃప్రతిష్టాపనోత్సవాలు కొలనూరు గ్రామానికి పునర్వైభవాన్ని తీసుకురానున్నాయనే విశ్వాసం వ్యక్తమవుతోంది.

## తెలుగుదేశం పార్టీ అంటేనే రైతుల ప్రభుత్వం

# రత్నాపల్లి ఆనంద్ యాదవ్.



వెల్దుర్తి//ఫిబ్రవరి 02 **ఆకాంక్ష** : తెదేపా ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని తెదేపా నాయకులు రత్నాపల్లి ఆనంద్ యాదవ్ అన్నారు. బ్రహ్మగుండం రహదారిలోని ఎర్రచెరువులో ఉన్న సారవంతమైన మట్టిని రైతులు సోమవారం స్వచ్ఛందంగా తమ పొలాలకు ట్రాక్టర్ల ద్వారా తరలించుకుంటున్నారు.ఈ సందర్భంగా ఆనంద్ యాదవ్, తెదేపా నాయకులు వెంకటేశ్వర్లు, గోపాల్, యల్లయ్య తదితరులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. రైతుల పొలాల్లో సారవంతమైన మట్టిని తరలించేందుకు పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యాంబాబు అధికారులతో చర్చించి అవసరమైన అనుమతులు ఇప్పించారని తెలిపారు.ఎర్రచెరువు మట్టిని పొలాలకు తీసుకెళ్లడం వల్ల పంటల దిగుబడి పెరిగే అవకాశం ఉందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం జీవో జారీ చేయడంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యాంబాబు గారికి తెదేపా నాయకులు, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 5 రాష్ట్రాల ఎన్నికల వేళ కేంద్ర బడ్జెట్: జీఎస్టీ తరహాలోనే ఆదాయపు పన్ను శ్లాబ్‌లలో సంస్కరణలు

**ఆదాయపు పన్ను శ్లాబ్‌లను తగ్గించేందుకు కేంద్రం యోచన?- జీఎస్టీ తరహాలోనే సంస్కరణలు చేస్తుందనే అంచనాలు- కొత్త పన్ను విధానాన్ని సరళతరం చేసే అవకాశాలు**




కేంద్ర బడ్జెట్ - 2026పై వాడివేడి చర్చ జరుగుతోంది. గతేడాది వస్తు,సేవల పన్ను(జీఎస్‌టీ) శ్లాబ్‌లలో సంస్కరణలతో దేశ ప్రజల మనసులు గెల్చుకున్న మోదీ సర్కారు, ఈసారి ఆదాయపు పన్ను(ఐటీ) వ్యవస్థలోనూ విప్లవాత్మక సంస్కరణలు చేయబోతోందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇందులో భాగంగా నూతన ఆదాయపు పన్ను విధానంలోని 7 ట్యాక్స్ శ్లాబ్‌ల సంఖ్యను వీలైనంత మేరకు తగ్గించాలనే యోచనతో ప్రభుత్వం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పేద, దిగువ మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి, ధనిక వర్గాలను కవర్ చేసేలా ఆదాయపు పన్ను శ్లాబ్‌లను శాస్త్రీయంగా వర్గీకరించే దిశగా కసరత్తు జరుగుతోందని చెబుతున్నారు. త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల వేళ అచ్చం జీఎస్‌టీ శ్లాబ్‌ల తరహాలోనే సింపుల్‌గా, సూటిగా, క్లారిటీతో ఐటీ శ్లాబ్‌లు ఉంటాయని తెలుస్తోంది.

### త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు

జీఎస్‌టీ అనేది పరోక్ష పన్ను. ఇన్‌కమ్ ట్యాక్స్ అనేది ప్రత్యక్ష పన్ను. ఆదాయపు పన్ను ప్రతి ఒక్కరికి సంబంధించిన అంశం. దీనితో యావత్ ప్రజానీకం నేరుగా కనెక్ట్ అవుతారు. గతేడాది జీఎస్‌టీలో కేంద్ర సర్కారు చేసిన సంస్కరణలతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. తమిళనాడు, కేరళ, బంగాల్, అసోం, పుదుచ్చేరి లాంటి కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన వేళ ఈసారి ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో సంస్కరణలకు కేంద్రం రంగాన్ని సిద్ధం చేస్తోంది. అందుకే ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఇన్‌కమ్ ట్యాక్స్ సంస్కరణలపై ప్రకటన చేయాలని మోదీ సర్కారు యోచిస్తోందని పరిశీలకులు అంటున్నారు. తద్వారా విపక్షాల కంచుకోటలుగా ఉన్న తమిళనాడు, కేరళ, బంగాల్‌లలో ప్రజలను ఆకట్టుకోవాలనే ప్లాన్‌తో బీజేపీ ఉందని విశ్లేషిస్తున్నారు.

### జీఎస్టీ శ్లాబ్‌లను ఎలా మార్చారు?

మన దేశంలో 2017 జులై 1న జీఎస్టీ వ్యవస్థ ప్రారంభమైనప్పుడు 0%, 5%, 12%, 18%, 28% అనే ఐదు శ్లాబ్‌లు ఉండేవి. విలువ ఆధారిత పన్ను (వ్యాట్), సర్వీస్ ట్యాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, వినోద పన్ను, ఆక్ట్రాయ్ పన్ను వంటివన్నీ కలిపేసి జీఎస్‌టీ ట్యాక్స్‌ను తీసుకొచ్చారు. వస్తువులు, ఉత్పత్తులు, సేవలను ఈ ఐదు జీఎస్‌టీ శ్లాబ్‌లలోకి ఆనాడు వర్గీకరించారు. ఇవి గందరగోళంగా, సమస్యాత్మకంగా, సంక్లిష్టంగా, చిక్కుముడుల్లా ఉన్నాయనే అభిప్రాయం వ్యాపార వర్గాల్లో వ్యక్తమైంది. చాలా నిత్యావసరాలపై భారీ జీఎస్‌టీని విధిస్తున్నారని సామాన్య ప్రజలు గగ్గోలు పెట్టారు. దీంతో గతేడాది కేంద్ర బడ్జెట్ సందర్భంగా జీఎస్‌టీలో భారీ సంస్కరణలు చేశారు. 5 శాతం, 18 శాతం అనే రెండు ప్రధాన జీఎస్‌టీ శ్లాబ్‌లను అమల్లోకి తెచ్చారు. 12 శాతం, 28 శాతం శ్లాబ్‌లను రద్దు చేసి, వాటిలోని చాలా వస్తు, సేవలను 5 శాతం, 18 శాతం శ్లాబ్‌లలో చేర్చారు. భారీ ధరలు ఉండే లగ్జరీ, సిన్ గూడ్స్‌ను 40 శాతం జీఎస్‌టీ శ్లాబ్‌లోకి చేర్చారు.

### పాత పన్ను విధానం vs కొత్త పన్ను విధానం

ఇన్‌కమ్ ట్యాక్స్ విషయానికొస్తే, మన దేశంలో ప్రస్తుతం పాత పన్ను విధానం, కొత్త పన్ను విధానం రెండూ అమల్లో ఉన్నాయి. పాత పన్ను విధానంలో కేవలం 4 ఇన్‌కమ్ ట్యాక్స్ శ్లాబ్‌లే ఉండేవి. కానీ కొత్త పన్ను విధానంలో ఏకంగా 7 ఇన్‌కమ్ ట్యాక్స్ శ్లాబ్‌లు ఉన్నాయి. అంటే కొత్త పన్ను విధానం ఇంకా టఫ్‌గానే ఉంది. దీన్ని వీలైనంత మేరకు సరళతరం చేసే దిశగా సంస్కరణలు చేయాలనే యోచనతో కేంద్ర సర్కారు ఉందట. ఇందులో భాగంగా కొత్త పన్ను విధానంలోని ఇన్‌కమ్ ట్యాక్స్ శ్లాబ్‌ల సంఖ్యను తగ్గించనున్నారని సమాచారం. ఈ కింది పట్టికలు చూస్తే మీకు పాత పన్ను విధానం, కొత్త పన్ను విధానంలోని శ్లాబ్‌లపై కొంత క్లారిటీ వస్తుంది.

### పాత పన్ను విధానం శ్లాబ్‌లు వార్షిక ఆదాయం పన్ను

రూ.2.5 లక్షల వరకు లేదు రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు 5% రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు 20%రూ.10 లక్షలకుపైగా 30%

### కొత్త పన్ను విధానం శ్లాబ్‌లు అంచనాలు వార్షిక ఆదాయం పన్ను

రూ.4 లక్షలలోపు లేదు రూ.4 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు 5% రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు 10% రూ.12 లక్షల నుంచి రూ.16 లక్షల వరకు 15% రూ.16 లక్షల

# అలర్ట్- 149 మిలియన్ల జీమెయిల్, ఫేస్‌బుక్, నెట్‌ఫ్లిక్స్ యూజర్ల పాస్‌వర్డ్స్ లీక్!

**సుమారు 149 మిలియన్ల (14.9 కోట్ల) సోషల్ మీడియా యూజర్ల లాగిన్ వివరాలు లీక్ : రిపోర్ట్**



సోషల్ మీడియా యూజర్లకు షాకింగ్ న్యూస్. కోట్లాది మంది డేటా లీక్ అయిన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 14.9 కోట్ల మంది అకౌంట్లకు సంబంధించిన యూజర్ నేమ్స్, పాస్‌వర్డ్‌లు లీక్ అయినట్లు 'ఎక్స్‌ప్రెస్ వీపీఎన్' పేర్కొంది. ఈ మేరకు సంచలన నివేదికను విడుదల చేసింది. డేటా లీక్ అయిన వారిలో జీమెయిల్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, నెట్‌ఫ్లిక్స్‌తో సహా పలు ఇంటర్నెట్ సంస్థలకు చెందిన యూజర్లు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఈ లీక్‌లో యూజర్‌నేమ్‌లు, పాస్‌వర్డ్‌లు వంటి అత్యంత సున్నితమైన కీలక సమాచారం ఉన్నట్లు సైబర్ భద్రతా నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'ఎక్స్‌ప్రెస్ వీపీఎన్' అనేది వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్. సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు జెరెమియా ఫౌలర్ ఈ లీకేజీలను గుర్తించినట్లు 'ఎక్స్‌ప్రెస్ వీపీఎన్' నివేదిక తెలిపింది.

### ప్రభుత్వాల డొమైన్ల లాగిన్ వివరాలు కూడా

ఈ లీకేజీలో భయంకరమైన విషయం ఒకటి ఉంది. ఈ డేటాబేస్‌కు ఎలాంటి పాస్‌వర్డ్ రక్షణ గానీ, ఎన్‌క్రిప్షన్ గానీ లేదు. ఇందులో కేవలం యూజర్ నేమ్స్, పాస్‌వర్డ్‌లు మాత్రమే కాకుండా, అకౌంట్‌లోకి నేరుగా లాగిన్ అవ్వడానికి ఉపయోగపడే యూఆర్‌ఎల్ లింకులు కూడా ఉన్నట్లు ఫౌలర్ తెలిపారు. సాధారణ ప్రజల వివరాలే కాకుండా, వివిధ దేశాలకు చెందిన '.స్త్రశీజ' డొమైన్ల లాగిన్ వివరాలు కూడా లీక్ కావడం అత్యంత ఆందోళనకరమైన విషయమన్నారు. దీనివల్ల ప్రభుత్వ నెట్‌వర్క్‌లలోకి చొరబడటం, సైబర్ దాడులు చేయడం వంటి జాతీయ భద్రతకు సంబంధించిన ముప్పులు పొంచి ఉన్నాయని నివేదిక పేర్కొంది.

### లక్షల ఖాతాల వివరాలు లీక్

జీమెయిల్‌కు సంబంధించి సుమారు 4.8 కోట్ల ఖాతాల యూజర్లు, యాహూకు సంబంధించి 40 లక్షల ఖాతాల వివరాలు, ఫేస్‌బుక్‌కు సంబంధించి 1.7 కోట్ల ఖాతాల క్రెడెన్షియల్స్, అవుట్‌లుక్‌కు సంబంధించి 15 లక్షల ఖాతాలు, ఇన్‌స్టాగ్రామ్‌కు సంబంధించి 65 లక్షల ఖాతాల వివరాలు లీకైనట్లు నివేదిక స్పష్టం చేసింది. ఇవేకాకుండా ఇతర అనేక ఆన్‌లైన్ సేవలకు సంబంధించిన వివరాలు కూడా ఈ డేటాలో ఉన్నట్లు తెలుస్తోంది.

### పొంచి ఉన్న ప్రమాదం

ప్రభుత్వ నెట్‌వర్క్‌ల లాగిన్ వివరాలు లీకైన నేపథ్యంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అకౌంట్ హ్యాక్ చేయడం వల్ల రహస్య హ్యాకర్‌కు లభించకపోవచ్చు కానీ, ఒక ఉద్యోగి అకౌంట్ హ్యాకర్ల చేతికి వెళితే అతని ఉన్న క్రెడెన్షియల్స్‌ను వాడుకొని సంస్థగతమైన వివరాలను చోరీ చేసే అవకాశం ఉంటుంది. లీక్ అయిన వివరాలతో హ్యాకర్లు ప్రభుత్వ అధికారుల్లా ఇతర అధికారులకు మెయిల్స్ పంపవచ్చు. దీని ద్వారా ప్రభుత్వ నెట్‌వర్క్‌లనే హ్యాక్ చేసే ప్రమాదం ఉంది. ఇది జాతీయ భద్రత, ప్రజల రక్షణకు పెద్ద ముప్పు అని ఫౌలర్ హెచ్చరించారు. చాలా మంది వినియోగదారులకు తమ సమాచారం దొంగిలించబడిందనే విషయం కూడా తెలియదు. ఇంత భారీ స్థాయిలో పాస్‌వర్డ్‌లు లీక్ కావడం వల్ల వారి వ్యక్తిగత భద్రత ప్రమాదంలో పడిందని చెప్పాలి. పాస్‌వర్డ్స్ కాకుండా, నేరుగా అకౌంట్ ఓపెన్ చేసే యూఆర్‌ఎల్ లింకులు కూడా లీక్ కావడంతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయే అవకాశం ఉంది. సాఫ్ట్‌వేర్లను ఉపయోగించి అతి తక్కువ సమయంలో వేల అకౌంట్లలోకి హ్యాకర్లు చొరపడటానికి అవకాశం ఉంది. ఈ లీకేజీ వల్ల బ్యాంకింగ్, క్రిప్టో ఖాతాలూ ప్రమాదంలో పడినట్లు ఫౌలర్ తెలిపారు. బ్యాంకింగ్ లాగిన్‌లు, క్రెడిట్ కార్డ్ వివరాలు, ఫైనాన్షియల్ సర్వీసెస్ అకౌంట్లు, క్రిప్టో వాలెట్లు, ట్రేడింగ్ ఖాతాలు కూడా లీకేజీ జాబితాలో ఉన్నట్లు ఫౌలర్ వెల్లడించారు. "లీకైన వాటిలో యూజర్ల యూజర్ నేమ్స్, పాస్‌వర్డ్‌లు ఉన్నాయి. ఆన్‌లైన్ సేవలతో పాటు దాదాపు అన్ని రకాల అకౌంట్లకు సంబంధించిన క్రెడెన్షియల్స్ లీక్ అయ్యాయి. ప్రభుత్వ డొమైన్లు కూడా లీక్ అయ్యాయి. తద్వారా ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న ప్రతి అకౌంట్ ద్వారా కీలక వ్యవస్థల్లో హ్యాకర్ ప్రవేశించవచ్చు. లీక్ అయిన ప్రభుత్వ అధికారుల లాగిన్ వివరాలను ఉపయోగించి నిర్దిష్ట వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని సైబర్ దాడులు చేసే అవకాశం ఉంది. '.స్త్రశీజ' డొమైన్ వివరాలు లీక్ అవ్వడం అనేది జాతీయ భద్రతకు ముప్పు అని చెప్పాలి" అని సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు జెరెమియా ఫౌలర్ అన్నారు.

# ఫ్యాటీ లివర్ ఉన్నవారు ఏయే ఆహారాలను తీసుకోవాలి.. వేటికి దూరంగా ఉండాలి..



మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో కాలేయం ఒకటి. మన శరీరంలో కాలేయం అనేక విధులను నిర్వర్తిస్తుంది. శరీరం నుండి వ్యర్థాలను తొలగించడం, పైత్యరసం ఉత్పత్తి చేయడం, జీవక్రియలను నియంత్రించడం, పోషకాలను నిల్వ చేయడం,రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడం, సమతుల్య అంతర్గత వాతావరణాన్ని కాపాడడం వంటి ముఖ్యమైన విధులను కాలేయం నిర్వర్తిస్తుంది. కాలేయ ఆరోగ్యం ఏ మాత్రం దెబ్బతిన్నా కూడా శరీర ఆరోగ్యం మొత్తం దెబ్బతింటుంది. అయితే ప్రస్తుత కాలంలో మనలో చాలా మంది నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యతో బాధపడే వారి సంఖ్య కాలక్రమేణా పెరుగుతుందనే చెప్పవచ్చు. చక్కెర కలిగిన ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం, ఊబకాయం, క్యాలరీలను ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని వైద్యులు చెబుతున్నారు.

### వేడి చేసిన నూనె..

ఫ్యాటీ లివర్ సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్ల కాలేయ వాపుతో పాటు మరింత తీవ్రనష్టం కలిగే అవకాశం ఉంది. కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆహారం పాత్ర ఎంతో ఉంది. సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం వల్ల కాలేయంలో పేరుకుపోయిన కొవ్వు కరిగి ఫ్యాటీ లివర్ సమస్య తగ్గుతుంది. ఇక ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు తీసుకోవాల్సిన, తీసుకోకూడని ఆహారాల గురించి, ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించే ఇతర చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కాలేయంలో కొవ్వు సమస్యతో బాధపడే వారు మళ్లీ మళ్లీ వేడి చేసిన నూనెను వాడకూడదు. వేడి చేయడం వల్ల హానికారక సమ్మేళనాలు ఉత్పత్తి అవుతాయి. దీంతో కాలేయం దెబ్బతినే అవకాశం ఉంది. అలాగే ప్రాసెస్డ్, ప్యాక్ చేసిన ఆహారాలను తీసుకోకూడదు. ఇవి కాలేయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. వీటిలో అనారోగ్యకరమైన సంకలనాలు, చక్కెరలు, అనారోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి బరువు పెరిగేలా చేయడంతో పాటు ఫ్యాటీ లివర్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి.

### మైదా ఆహారాలు..

అదే విధంగా మైదాతో తయారు చేసిన ఆహారాలు, బ్రెడ్, పేస్ట్రీస్ వంటి వాటిని తీసుకోవడం తగ్గించాలి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడంతో పాటు కాలేయంలో కొవ్వు పేరుకుపోయేలా కూడా చేస్తాయి. వీటితో పాటు శీతల పానీయాలకు కూడా దూరంగా ఉండాలి. ఇవన్నీ కూడా కాలేయ ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు శరీర ఆరోగ్యానికి కూడా హానిని కలిగిస్తాయి. కనుక ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు ఈ ఆహారాలకు దూరంగా ఉండడం మంచిది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తీసుకోవాలి. కాలేయంలో కొవ్వు సమస్యతో బాధపడే వారు ఆలివ్ నూనెను తీసుకోవాలి. ఇందులో ఉండే మోనోశాచురేటెడ్ కొవ్వులు కాలేయంలో కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి. కాలేయ పనితీరుకు మద్దతును ఇస్తాయి.

### గింజలు..

బాదం, వాల్‌నట్స్, చియా గింజలు, అవిసె గింజలు వంటి వాటిని తీసుకోవాలి. వీటిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్స్, ఫైబర్ కాలేయ ఆరోగ్యానికి మద్దతును ఇస్తాయి. రోజంతా నీటిని ఎక్కువగా తాగాలి. శరీరం హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల కాలేయ పనితీరు సరిగ్గా ఉంటుంది. శరీరంలో వ్యర్థాలు బయటకు తొలగిపోతాయి. కాలేయంలో కొవ్వు సమస్యతో బాధపడే వారు ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించడం చాలా అవసరం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల కాలేయంలో కొవ్వు చాలా వరకు కరుగుతుంది. అధికంగా మద్యం సేవించడం మానేయాలి. దీని వల్ల కాలేయం దెబ్బతినే అవకాశం ఉంది.

### మందులు..

అలాగే మనం ఇతర అనారోగ్య సమస్యలకు వాడే మందులు కూడా కాలేయ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. కనుక మందులను వాడే విషయంలో వైద్యుడిని సంప్రదించడం అవసరం. వీటితో పాటు రోజూ 6 నుండి 8 గంటలు నాణ్యమైన నిద్ర పోయేలా చూసుకోవాలి. తగినంత విశ్రాంతి తీసుకోవడం వల్ల శరీరంలో జీవక్రియలు మెరుగుపడతాయి. దీంతో మొత్తం శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఈ విధంగా తగిన ఆహారాలు తీసుకుంటూ చక్కటి దినచర్యను పాటించడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య నుండి చాలా సులభంగా బయటపడవచ్చు. అలాగే భవిష్యత్తులో కూడా ఈ సమస్య రాకుండా ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# చక్కెర మన శరీరానికి ఎన్ని విధాలుగా చేటు చేస్తుందో తెలుసా..



మనం ఆహారంలో భాగంగా చక్కెరను కూడా తీసుకుంటూ ఉంటాం. టీ, కాఫీ వంటి వాటితో పాటు తీపి వంటకాల తయారీలో కూడా చక్కెరను విరివిగా ఉపయోగిస్తూ ఉంటాం. చక్కెరతో చేసే తీపి వంటకాలు చాలా రుచిగా ఉంటాయి, వీటిని అందరూ ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే చక్కెరను తీసుకోవడం వల్ల డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్య ఒక్కటే వస్తుందని అందరూ భావిస్తూ ఉంటారు. కానీ చక్కెర మన శరీరంలో అన్ని అవయవాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. దీర్ఘకాలిక ఆరోగ్యంపై చక్కెర తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. గుండె, కాలేయం, మెదడు, చర్మం ఇలా అన్ని అవయవాలపై చక్కెర చెడు ప్రభావాన్ని చూపుతుంది. అయితే ఈ లక్షణాలు మనకు వెంటనే కనిపించవు. కానీ కాలక్రమేణా మనం చక్కెర దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. చక్కెర మన శరీరంలో వివిధ అవయవాలపై ప్రభావాన్ని ఎలా చూపిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### క్యాన్సర్‌కు దారి తీస్తుంది..

మధుమేహానికి చక్కెర ఒకే ఒక కారణం కాకపోయినప్పటికి ప్రధాన కారణం అని చెప్పవచ్చు. అధిక చక్కెరను తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. దీని వల్ల మధుమేహాన్ని నిర్వహించడం చాలా కష్టంగా మారుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల కళు ,, మూత్రపిండాలు, నరాలు, గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది. అదేవిధంగా చక్కెరను ఎక్కువగా తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుంది. దీర్ఘకాలం పాటు ఉండే ఊబకాయం క్యాన్సర్ కు కూడా దారి తీస్తుంది. అధిక చక్కెర తీసుకోవడం వల్ల 60 నుండి 95 శాతం క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. కనుక చక్కెర తీసుకోవడం తగ్గించాలి. ఇక చక్కెరను తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి.

### లిపిడ్ ప్రొఫైల్..

రోజువారి చక్కెర పానీయాల వినియోగం లిపిడ్ ప్రొఫైల్ తో కూడా ముడిపడి ఉంటుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ ల ప్రమాదాన్ని పెంచుతుంది. మన శరీరంలో ఉండే కాలేయం చక్కెరలో ప్రధానమైన ఫ్రక్టోజ్ ను ప్రాసెస్ చేస్తుంది. అధికంగా చక్కెరను తీసుకోవడం వల్ల కాలేయ కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. ఇది ఫ్యాటీ లివర్ కు దారి తీస్తుంది, ఫైబ్రోసిస్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. చక్కెరను ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలోకి క్యాలరీలు ఎక్కువగా వచ్చి చేరతాయి, చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కూడా కలగదు. ఇది మనం అతిగా తినడాన్ని ప్రోత్సహిస్తుంది. అదనపు చక్కెర ఇన్సులిన్, లెప్టిన్ అనే హార్మోన్లకు కూడా అంతరాయాన్ని కలిగిస్తుంది. దీంతో శరీర బరువు పెరుగుతుంది. రక్తంలో చక్కెర పెరుగుదల, క్రాష్ లు న్యూరోట్రాన్స్ మిటర్ లను ప్రభావితం చేస్తుంది, మెదడులో వాపును పెంచుతుంది. తద్వారా మానసిక సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంది.

### మెదడు ఆరోగ్యం..

చక్కెర తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇది జ్ఞాపకశక్తి తగ్గేలా కూడా చేస్తుంది. చక్కెర ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల మెదడు క్షీణత వేగవంతంగా జరుగుతుంది. అలాగే చక్కెరను అతిగా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ తో పాటు రక్తపోటు కూడా పెరుగుతుంది. ఇవి రెండూ కూడా మూత్రపిండాలపై తీవ్రప్రభావాన్ని చూపిస్తాయి. కాలక్రమేణా ఇది మూత్రపిండాల వైఫల్యానికి దారి తీస్తుంది. అతిగా చక్కెరను తీసుకోవడం వల్ల మొటిమలు, చర్మంపై మంట, వృద్ధాప్య ఛాయలు ఎక్కువగా వస్తాయి. దంతాల సమస్యలు కూడా పెరుగుతాయి. చిగుళ్ల సమస్యలతో పాటు దంతాలు పుచ్చిపోవడం వంటివి కూడా జరుగుతాయి. ఇలా చక్కెర మన శరీరంలో ఉండే అన్ని అవయవాలపై చెడు ప్రభావాన్ని చూపిస్తుందని వైద్యులు చెబుతున్నారు. కనుక చక్కెర, చక్కెర ఉండే ఆహారాలను, శీతల పానీయాలను తక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.

## మెదక్ జిల్లా నాగ్సాన్పల్లిలో ఉపాధి హామీ పనులు ప్రారంభం....



పాపన్నపేట//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామ శివారులో ఉపాధి హామీ పథకం కింద పీర్ల కుర్చకు సంబంధించిన పనులను సోమవారం అధికారికంగా ప్రారంభించారు. నూతన గ్రామ సర్పంచ్ దండం సుశీల దుర్గేష్ కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామంలో ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు కూలీలకు నిరంతర ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఇది దోహద పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యుడు తలారి నర్సింలు, యూసుఫ్,సత్యనారాయణ, తుఫాన్, తలారి సురేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. గ్రామంలో చేపట్టనున్న ఇతర అభివృద్ధి పనులపైనా త్వరలో కార్యాచరణ సిద్ధం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అభ్యర్థులను
# గెలిపించాలి రావుల మధు...



గోదావరిఖని//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే జనసేన పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని జనసేన పార్టీ రాష్ట్ర అడక్ కమిటీ సభ్యులు రావుల మధు పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సమాజ సేవే లక్ష్యంగా పనిచేసే వారిని, పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని జెండా మోసిన నిబద్ధత కలిగిన నాయకులను ఎంపిక చేసి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 17 మంది అభ్యర్థులను పోటీలో నిలిపినట్లు రావుల మధు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే సంకల్పం జనసేనకు ఉందని, స్థానిక పాలనను పారదర్శకంగా నిర్వహించాలన్న ఉద్దేశంతోనే ఈ అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా అభ్యర్థులకు అధికారికంగా బీఫారమ్‌లు అందజేశారు. రానున్న ఎన్నికల్లో జనసేన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపల్ పాలనలో నిజమైన మార్పుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రామగుండం ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యలపై పోరాటమే జనసేన ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో జనసేన అభ్యర్థులు ఎమ్మర్ల రంజిత్, సుద్దాల అనురాగ్, దుబ్బ మానస, గట్ల సుస్మిత, కామెర పద్మ, శ్రీకాంత్, గట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మున్సిపల్ అభ్యర్థులకు బీ ఫామ్‌ల పంపిణీ...



పెద్దపల్లిటౌన్//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : పెద్దపల్లి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులకు 'బీ ఫామ్'ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది మంది మున్సిపల్ అభ్యర్థులకు పార్టీ అధిష్టానం అధికారికంగా బీ ఫామ్‌లను అందజేసింది. పార్టీ జెండాలు, నినాదాలతో కార్యాలయ ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు మూల హరీష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజాయితీ గల నాయకత్వాన్ని ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో జనసేన అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.పెద్దపల్లి, సుల్తానాబాద్ నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణాభివృద్ధి మౌలిక సదుపాయాల మెరుగుదల, పారదర్శక పాలన కోసం అంకితభావంతో పనిచేస్తామని అభ్యర్థులు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలుపు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు విశ్వజ్ఞ చారి, నవీన్, ఎన్ఎం అజయ్, గోసిక సిద్ధార్థ, కనుకుంట్ల శివ, పెరక నీరాజ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు హాజరై అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం అంతటా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## కొమురవెల్లి మండల కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక..



కొమురవెల్లి//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : కొమురవెల్లి మండలంలోని 11 గ్రామాల కుమ్మరి సంఘం సభ్యులు, కొమురవెల్లి గ్రామ అధ్యక్షుడు కానుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పోతుగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కానుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గోవిందర నర్సింలు, క్యాషియర్‌గా కానుగుల సత్యయ్య, వృత్తి విభాగ బాధ్యుడిగా పోతుగంటి బిక్షపతిని ఎంపిక చేశారు. సంఘ బలోపేతానికి కలిసి పనిచేస్తామని నాయకులు తెలిపారు.

## నూతనంగా మంజూరైన
## గ్రామ పంచాయతీ భవనంకు భూమి పూజ...



మంథని//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : మంథని మండలం ఉప్పట్ల గ్రామంలో సర్పంచ్ కాసిపేట వెంకటమ్మ ఆధ్వర్యంలో శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ భవనంకు భూమి పూజ చేసారు. దీనిలో భాగంగా సర్పంచ్ మాట్లాడుతూ శ్రీధర్ బాబు సహకారంతో ఉప్పట్ల గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనగామ శ్రీనివాస్, వార్డు మెంబర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసిపేట బాపు కాసిపేట,ఎరుకల ప్రవీణ్, కాసిపేట శ్రీనివాస్, కాసిపేట కుమార్, బడికల మనోజ్, ఇజ్జగిరి శంకర్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ అధికారులకు శిక్షణ..




గోదావరిఖని//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : మున్సిపల్ సాధారణ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు సోమవారం నిర్వహించారు. గోదావరిఖని ఎన్టీపీసీ కాకతీయ కళ్యాణ మండపంలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ పర్యవేక్షణలో కొనసాగింది.ఈ సందర్భంగా శిక్షకులు కేదం శ్రీనివాస్, ఎన్. రాజేందర్ రెడ్డి, కె. కృష్ణా రెడ్డి, జి. అంజన్ కుమార్‌లు పోలింగ్ రోజు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణ, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల వినియోగం, ఓటింగ్ ప్రక్రియలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల నిబంధనల పాటింపు అంశాలపై వివరంగా శిక్షణ ఇచ్చారు.అంతర్గాం, ధర్మారం, ఎలిగేడు, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి, పెద్దపల్లి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్ తదితర మండలాలకు చెందిన ఉపాధ్యాయులను పి.ఓలు, ఎ.పి.ఓలుగా ఎంపిక చేశారు. రామగుండం నగర పాలక సంస్థ నుంచి 332 మంది, పెద్దపల్లి మునిసిపల్ నుంచి 89 మంది, మంథని మునిసిపల్ నుంచి 31 మంది, సుల్తానాబాద్ మునిసిపల్ నుంచి 36 మంది ప్రిసైడింగ్ అధికారులుగా ఎంపిక కాగా, ఉదయం పూట వారికి శిక్షణా తరగతులు నిర్వహించారు. అదే సంఖ్యలో ఉన్న అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మధ్యాహ్నం శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్ మునిసిపల్ కమిషనర్లు మనోహర్, వెంకటేష్, రమేష్‌లు, రామగుండం నగర పాలక సంస్థ ఎస్.ఈ. గురువీర, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రిటర్నింగ్ అధికారి ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు కె. పద్మజా రాణి శిక్షణా శిబిరాన్ని సందర్శించి ఏర్పాట్లు, శిక్షణ తీరును పరిశీలించారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా తపస్ నూతన కార్యవర్గం ఎన్నిక..



నాగర్‌కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాగర్‌కర్నూల్ జిల్లా శాఖకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. స్థానిక జేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో పూర్తిస్థాయి కమిటీ నిర్మాణం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వడ్నాల రాజశేఖర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కానుగంటి హనుమంతరావు హాజరై నూతన కమిటీ ఏర్పాటుకు మార్గనిర్దేశనం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వడ్నాల రాజశేఖర్ జిల్లా ఉపాధ్యాయులతో విస్తృతంగా చర్చించారు. సంఘ అభివృద్ధి, ఉపాధ్యాయ సంక్షేమం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, పీఆర్సీ, సీపీఎస్, ప్రభుత్వ బకాయిల పరిష్కారం వంటి కీలక అంశాలపై ఆయన దృష్టి సారించారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు తపస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.అనంతరం తపస్ జిల్లా అధ్యక్షుడు దెంది రాజారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మనెమోని శేఖర్‌లు నూతన విస్తృత కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం. నాగరాజు, జిల్లా కోశాధికారిగా రాజశేఖర్ రావును నియమించారు.గౌరవ సలహా దారులుగా కే. భాస్కర్ రెడ్డి, శ్రీశైలం, వై. సుధారాణి, మురళీధర్ రెడ్డి, భాస్కర్ రావు, రాము వ్యవహరించనున్నారు.డివిజన్ ఇంచార్జ్ లుగా పి. జగదీశ్వర్ రెడ్డి, సతీష్ కుమార్, మల్లారెడ్డి, జైపాల్ రెడ్డిని నియమించారు. ఉపాధ్యక్షులుగా బుక్కా వెంకటేష్, నర్సిరెడ్డి, జగదీష్, గాల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డిలను ఎంపిక చేశారు. జిల్లా కార్యదర్శులుగా భాస్కర్ రెడ్డి, రాంగోపాల్ గౌడ్, వేణుగోపాల్, లక్ష్మీకాంత్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, భాస్కర్ గౌడ్‌లు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా సుధీర్, చంద్రశేఖర్, ప్రసాద్, గోవింద్ రెడ్డి, తిరుపతయ్య, సురేందర్, రమేష్, సుజీవన్ రెడ్డిలను నియమించారు. మహిళా విభాగంలో ఉపాధ్యక్షురాలిగా నెల్లి రజిత, కన్వీనర్లుగా శారద, అనురాధ, మహిళా కార్యదర్శులుగా మంజుల, కవిత, నిర్మల, అర్చన, రాధలను ప్రకటించారు. మహిళా కార్యవర్గ సభ్యులుగా రాధ, బామిని, రాధిక, కరుణశ్రీ, విజయ, మౌనిక, గిరివాణి వ్యవహరించనున్నారు. అకాడమిక్ కన్వీనర్‌గా విజయభాస్కర్, మణికంఠను, సాంకేతిక విభాగంలో సతీష్, సీడీ శ్రీనివాస్‌ను నియమించారు. క్రీడా విభాగం బాధ్యతలను శేఖర్ బాబు, రాజావర్ధన్ రెడ్డి స్వీకరించారు. క్రమశిక్షణ విభాగంలో వేముల సురేష్, నాచా నాయక్, సలహా విభాగంలో రవికుమార్ రెడ్డి, అశోక్, హమారా విద్యాలయ హమారా తీర్థ విభాగంలో లక్ష్మీనారాయణ, కురుమయ్యలకు బాధ్యతలు అప్పగించారు. ప్రచార విభాగంలో రామకృష్ణ, భాస్కర్ రెడ్డి, సేవా విభాగంలో శివప్రసాద్,పర్వతాలు, సాంస్కృతిక విభాగంలో లచ్చిరెడ్డి కృష్ణయ్య, పర్యావరణ విభాగంలో మధుసూదన్ రెడ్డి, సమాచార విభాగంలో ఉత్తంకుమార్ నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు మంద సురేఖ, కట్ట శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ రావు, నరేందర్ రెడ్డి, పూర్వ రాష్ట్ర బాధ్యులు వెంకట్ రెడ్డి, జిల్లా పూర్వ బాధ్యులు, ప్రస్తుత మండల బాధ్యులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.


# ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిని విస్మరించిన కేంద్ర బడ్జెట్...



ఆదిలాబాద్/ఫిబ్రవరి 02 ఆకాంక్ష : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తీవ్రంగా విమర్శించారు. జిల్లాకు న్యాయంగా రావాల్సిన విమానాశ్రయం, యూనివర్సిటీ, ఆర్మూర్‌ఆదిలాబాద్ రైల్వే లైన్, హైదరాబాద్‌నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌కు సంబంధించిన నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక సహాయం, సీసీఐ పునరుద్ధరణ వంటి కీలక అంశాలు బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావనకు రాకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఈ విషయంలో ఆదిలాబాద్ జిల్లా ఎంపీతో పాటు ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు గుప్పించారు.బోథ్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పసుల చంటి మాట్లాడుతూ, "గొర్రె తోక బెత్తెడు" అన్న చందంగా స్థానిక ప్రజాప్రతినిధుల మాటలు తప్ప చేతల్లో అభివృద్ధి కనిపించడంలేదని వ్యాఖ్యానించారు. నలుగురు ఎమ్మెల్యేలను ఆదిలాబాద్ జిల్లా ఇచ్చినా ఒక యూనివర్సిటీని మాత్రం సాధించలేకపోవడం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఆర్మూర్ ఆదిలాబాద్ రైల్వే లైన్ విషయంలో ఎంపీ గేడం నగేష్‌కు చిత్తశుద్ధి లేదని, అదే విధంగా విమానాశ్రయం అంశం మాటల్లో మాత్రమే మిగిలిపోయిందని విమర్శించారు.కేంద్ర బడ్జెట్ ఆదిలాబాద్ జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికీ తీవ్ర అన్యాయం చేసిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అభివృద్ధి ప్రతిపాదనలను కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదని, కేవలం ఓట్ల రాజకీయాల కోసమే దక్షిణ భారతదేశాన్ని వాడుకుంటున్నారనే భావన కలుగుతోందని ఎద్దేవా చేశారు. గ్రామీణ భారతానికి ఊతమిచ్చే వ్యవసాయ రంగం, ఉపాధి పథకాలకు నిధులు తగ్గించడం ద్వారా రైతులు, కూలీలను తీవ్రంగా నష్టపరిచారని ఆరోపించారు.వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం కేంద్ర ప్రభుత్వ సంకుచిత దృక్పథాన్ని చాటుతుందని పసుల చంటి అన్నారు. పర్వత ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం ప్రత్యేక రోడ్ల ప్యాకేజీ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, ఆ దిశగా కేంద్రం అడుగు వేయకపోవడం దురదృష్టకరమన్నారు. వ్యవసాయానికి సంబంధించిన ఎరువుల ముడి సరుకుల ధరలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాలు రైతాంగాన్ని మరింత కుంగదీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.పేదవారి ఆత్మగౌరవానికి సంబంధించిన ఇళ్ల నిర్మాణ పథకంలోనూ కేంద్రం నిర్లక్ష్యం చూపిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల వారికి కేవలం 72 వేల రూపాయలే కేటాయించడం బీజేపీ ప్రభుత్వ దూరదృష్టి లేమిని సూచిస్తుందని అన్నారు. అలాగే కిసాన్ సమ్మాన్ నిధిని ఆరు వేల రూపాయల నుంచి పదివేల రూపాయలకు పెంచుతామని వాగ్దానం చేసి, బడ్జెట్‌లో ఆ హామీని నెరవేర్చకపోవడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ అంశాలపై గళం విప్పి కేంద్రంపై ఒత్తిడి తేవాలని పసుల చంటి డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, ఆత్మా డైరెక్టర్ రహీముద్దీన్, ధన్నూర్ ఉప సర్పంచ్ కారం రవి, చమేందర్ రెడ్డి, మహమ్మద్, ఆత్రం సుశీల, ఆత్మా డైరెక్టర్ గడ్డల నారాయణ, అనిల్ అప్ప, మాజీ సర్పంచ్ మెరుగు నరసింహ దాసు, ఇట్టేడి రాజు రెడ్డి, యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న చెరువును కలుషితం చేస్తున్న మురుగు నీరు...





కొమురవెల్లి//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : మల్లికార్జున స్వామి క్షేత్రంలో మల్లన్న చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదేనని స్థానికులు, భక్తులు గళమెత్తుతున్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం చేపట్టిన చెరువు సుందరీకరణ పనులకు విరుద్ధంగా ప్రస్తుతం దేవస్థానం పరిసరాల్లో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తూ చివరకు చెరువులోకి చేరడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. గత మూడు వారాలుగా భక్తులు మురుగు నీటిలో నడిచే దుస్థితి నెలకొనడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.దేవస్థానం నుంచి వచ్చే డ్రైనేజీ నీరు చెరువులో కలవడంతో చెరువు కలుషితమవుతోందని గతంలోనే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి లేవనెత్తిన అంశం అప్పట్లో పలు పత్రికల్లో ప్రచురితమైంది. ఆ సందర్భంలో దేవస్థానం నుంచి వచ్చే మురుగునీరు చెరువులో కలవడానికి కారణం గతంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థలో ఏర్పడిన అడ్డంకులేనని వివరణ ఇచ్చారు. అయితే పరిస్థితి మారకపోగా గత రెండు మూడు వారాలుగా సమస్య మరింత తీవ్రమై భక్తులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని వార్తలు వరుసగా వెలువడుతున్నాయి. సుమారు 26 లక్షల రూపాయల వ్యయంతో గతంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా పనిచేయనివ్వకుండా కొంతమంది దుష్టశక్తులు మ్యాన్ హోల్స్‌లో బస్తాలు నింపి అడ్డంకులు కల్పించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగానే డ్రైనేజీ నీరు బయటకు పొంగి దేవస్థానం పరిసర రహదారులపై ప్రవహిస్తూ చివరకు మల్లన్న చెరువులోకి చేరుతోందని స్థానికులు చెబుతున్నారు. కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం భక్తులను, గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, కోట్లతో సుందరీకరణ చేసిన చెరువును మురికిమయం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.గతంలో మూడు నుంచి నాలుగు గ్రామసభల్లో గ్రామ మురుగునీరు చెరువులో కలవకుండా చర్యలు తీసుకోవాలని తీర్మానాలు చేసినప్పటికీ ఆ దిశగా తగిన కృషి జరగలేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు దేవస్థానం నుంచే వచ్చే డ్రైనేజీ మొత్తం చెరువులో కలవడం అత్యంత దారుణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కొమురవెల్లి గ్రామం, మండల ప్రజలతో పాటు మల్లన్న స్వామిని దర్శించుకునే భక్తులందరూ ఆలోచించి స్పందించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.మల్లన్న చెరువును రక్షించుకోవడం సమాజం మొత్తం మీద ఉన్న బాధ్యతగా పేర్కొంటూ, తక్షణమే డ్రైనేజీలో ఏర్పడిన అడ్డంకులను తొలగించి గతంలో మాదిరిగా చెరువు మత్తడి దాటిన తర్వాత మురుగు నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖను డిమాండ్ చేస్తున్నారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని భక్తులు, గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.

# మల్టీపర్పస్ వర్కర్ విధానం గ్రామ పంచాయతీ కార్మికుల పాలిట శాపం...



నాగర్‌కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : గ్రామ పంచాయతీ కార్మికుల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ విధానం కార్మికులపై అదనపు భారాన్ని మోపుతూ, వారి హక్కులను హరించేదిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం బిజినపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కథలప్పకు సమ్మె నోటీసుతో కూడిన వినతిపత్రాన్ని యూనియన్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా కేవలం మల్టీపర్పస్ పేరిట అనేక పనులు అప్పగించడం అన్యాయమని పేర్కొన్నారు. జీవో నెంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.గత రెండు నుంచి మూడు నెలలుగా నిలిచిపోయిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాన్ని నెలకు రూ.21,000కు పెంచాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులు అనేక ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వారికి కనీస సామాజిక భద్రత కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్మికునికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని, విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన కార్మికులకు తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నెల 12వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెను గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ బిజినపల్లి మండల అధ్యక్షుడు జశ్వంత్ కుమార్‌తో పాటు నాయకులు వెలుగొండ రాములు, శంకర్, రామకృష్ణ, మైబూస్, సామ శ్రీశైలం, సురేష్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యతతో పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

## ప్రతిభ కనబరిచిన గుంజపడుగు పాఠశాల విద్యార్థులు...



మంథనిరూరల్//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : మంథని పట్టణంలో నిర్వహిస్తున్న మంథని మండలస్థాయి సి.యం కప్ క్రీడా పోటీల్లో గుంజపడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు.ఈ క్రీడాలో బాలుర విభాగంలో కబడ్డీ,ఖోఖో, వాలిబాల్ లలో మొదటి బహుమతులు గెలుపొందగా, బాలికల విభాగంలో ఖోఖో లో మొదటి బహుమతి, కబడ్డీ, వాలి బాల్ లో ద్వితీయ బహుమతులు గెలుపొందారు. ఈ క్రీడలలో బహుమతులు పొంది అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన గుంజపడుగు విద్యార్థులను,వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. సమ్మయ్యను పాఠశాల ఉపాధ్యాయులు, గుంజపడుగు సర్పంచ్ బానేష్-సంధ్య అభినందించారు.

## వెల్దుర్తి మండలంలో ఇద్దరు మైనర్ విద్యార్థులు అదృశ్యం...





వెల్దుర్తి//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : కర్నూలు జిల్లా పత్తికొండ నియోజక వర్గం పరిధిలోని వెల్దుర్తి మండల కేంద్రంలో ఇద్దరు మైనర్ విద్యార్థులు అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. వెల్దుర్తి జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్లో చదువుతున్న అబ్దుల్ రెహమాన్ (15), షేక్ హుస్సేన్ భాష (16) అనే ఇద్దరు బాలురు శనివారం (31-01-2026) ఉదయం నుంచి కనిపించకుండా పోయారు.వివరాల ప్రకారం, నెలటూరు గ్రామం (గోనెగండ్ల మండలం)కు చెందిన అబ్దుల్ రెహమాన్ చెక్ షర్టు యూనిఫామ్ ధరించి ఉండగా, వెల్దుర్తి మండలం రాణి తోటకు చెందిన షేక్ హుస్సేన్ భాష పింక్ కలర్‌వైట్ చారులు గల షర్టు ధరించి ఉన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. శనివారం ఉదయం 10.30 గంటల సమయంలో స్కూల్ ఇంటర్వెల్ అనంతరం ఇద్దరూ కలిసి వెల్దుర్తి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. ఆ తరువాత వారు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు అన్ని చోట్ల వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో బాలుర తల్లిదండ్రులు వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. బాలుర ఆచూకీపై ఎవరైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు ప్రజలను కోరుతున్నారు.

## గీత కార్మిక కుటుంబానికి తెలంగాణ గౌడ
## యూనిఫామ్ సొసైటీ ఆర్థిక భరోసా..



పెద్దపల్లిటౌన్//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో కుల వృత్తిని దైవంగా భావించి జీవనం సాగిస్తున్న గీత కార్మికుడి కుటుంబానికి తెలంగాణ గౌడ యూనిఫామ్ సొసైటీ అండగా నిలిచింది. తాటి చెట్టెక్కి కల్లు గీస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గీత కార్మికుడు బూరుగు సదయ్య కుటుంబానికి సొసైటీ తరపున ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకుంది.అప్పన్నపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు బూరుగు సదయ్య ఇటీవల తాటి చెట్టు పై నుంచి జారిపడి అకాల మరణం చెందాడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న సదయ్య మృతి ఆ ఇంటిని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఈ ఘటన విషయం తెలుసుకున్న తెలంగాణ గౌడ యూనిఫామ్ సొసైటీ ప్రతినిధులు వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు.సొసైటీ తరపున రిటైర్డ్ సీఐ చిప్ప రాజమౌళి గౌడ్ స్వయంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సదయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. తక్షణ సహాయంగా రూ.51,000 నగదును అందజేసి ఆర్థిక భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా చిప్ప రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల వృత్తి అత్యంత ప్రమాదకరమైనదని, ప్రమాదాల్లో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సదయ్య మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, అయితే ఆపద సమయంలో తోటి గౌడ సోదరులుగా ఆదుకోవడం తమ బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో కూడా సదయ్య కుటుంబానికి తెలంగాణ గౌడ యూనిఫామ్ సొసైటీతో పాటు గౌడ సమాజం తరపున అండదండలు ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గౌడ సంఘాల జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గోపగోని సారయ్య గౌడ్, బాలసాని వెంకటేశం గౌడ్, పడాల కొమురయ్య గౌడ్, కుమార్ గౌడ్, సదానందం గౌడ్, పడాల సతీష్ గౌడ్, బండారి సునీల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరై బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. తెలంగాణ గౌడ యూనిఫామ్ సొసైటీ చూపిన ఔదార్యం తోటి కార్మికులకు, సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని గ్రామస్తులు ప్రశంసించారు.

## ఆసుపత్రిలో రోగులను పరామర్శించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి....



జడ్చర్ల//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన పలువురు రోగులు మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సోమవారం ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా వార్డులను పరిశీలిస్తూ రోగులను పరామర్శించిన ఆయన, ఒక్కొక్కరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి వివరాలు సేకరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స నాణ్యత మరింత మెరుగు పడాలని, ప్రతి రోగికి అవసరమైన వైద్యం సమయానికి అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులు, సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. చికిత్సలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా రోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైన మందులు, పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా రోగుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారికి ధైర్యం చెప్పి ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, ప్రజల ఆరోగ్య యోగక్షేమాలే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్శనతో రోగులు, వారి కుటుంబ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు...
### కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై బిజెపి చార్జ్‌షీట్ విడుదల...



హైదరాబాద్//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఘోర వైఫల్యాలు, అమలు కాని హామీలు, విస్తరిస్తున్న అవినీతి అరాచకాలతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పేర్కొంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ, ప్రజలకు చేసిన మోసాలను ఎండగడుతూ "బూటకపు హామీలు – మోసపూరిత వాగ్దానాలు" పేరిట భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ చార్జ్‌షీట్‌ను విడుదల చేసింది. ఈ చార్జ్‌షీట్‌ను బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు , మహారాష్ట్ర మంత్రి, తెలంగాణ మున్సిపల్ & కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జ్ అశిష్ షెలార్ పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ & కార్పొరేషన్ ఎన్నికల కోఇంచార్జులు అశోక్ పర్ణామి , ఎంపీ ఈటల రాజేందర్ , పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతం రావు , రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జ్ ఎన్.వి. సుభాష్ , సీనియర్ నాయకులు జి. వెంకట్ రెడ్డి , సునీత , విఠల్ , కప్పర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో గ్రూప్ -1అధికారులకు క్షేత్రస్థాయి శిక్షణ ప్రారంభం...







నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే ప్రభుత్వ అధికారులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని, పాలనలో సామర్థ్యాన్ని పెంపొందించడంలో క్షేత్రస్థాయి పరిశీలన ఆధారిత శిక్షణ తరగతులు కీలక పాత్ర పోషిస్తాయని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ శిక్షణ కేంద్రంలో హైదరాబాద్ మానవ వనరుల అభివృద్ధి శిక్షణ సంస్థ (ఎంహెచ్ఆర్డీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. నూతనంగా ఎంపికైన గ్రూప్× అధికారుల కోసం ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలనలో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ప్రభుత్వ విధానాల అమలుపై ప్రాయోగిక అవగాహన కల్పించడమే ఈ శిక్షణా కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శిక్షణను అధికారులు సద్వినియోగం చేసుకొని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.శిక్షణలో భాగంగా నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్, స్టడీ టూర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న ఆధ్యాత్మిక దేవాలయాలు, ప్రకృతి సౌందర్య ప్రదేశాలు, వన్యప్రాణులు, వివిధ రకాల పక్షులు, జంతువులతో పాటు అక్కడ నివసిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, నైపుణ్యాలు,సామాజిక ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయాలని శిక్షణ పొందుతున్న అధికారులకు కలెక్టర్ సూచించారు.స్టడీ టూర్‌లో భాగంగా తొలి రోజు నల్లమల్ల అటవీ ప్రాంతంలోని సలేశ్వరం, అక్కమహాదేవి ఆలయాలను సందర్శించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సందర్శన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నల్లమల అందాలను ప్రత్యక్షంగా వీక్షిస్తూ ప్రకృతి అనుభూతిని పొందాలని, దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన అమ్రాబాద్ నల్లమల పెద్దపులుల అభయారణ్యంలోని దట్టమైన అడవులను సందర్శించి అధ్యయనం చేయాలని కలెక్టర్ కోరారు. నల్లమల అటవీ ప్రాంతం జలపాతాలు, గుహలు, దట్టమైన వృక్షజాలం, సమృద్ధమైన జంతుజాలంతో ప్రకృతి అందాలకు నిలయంగా ఉందని పేర్కొన్నారు.చరిత్రను ప్రతిబింబించే శాసనాలు, ప్రకృతి సౌందర్యాన్ని పరిచయం చేసే వాగులువంకలు, కృష్ణా తీరం వెంబడి ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రాలు, దట్టమైన అడవుల్లో వన్యప్రాణుల సందళ్లు కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట అటవీ ప్రాంతాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని, ఈ అధ్యయన పర్యటన ద్వారా అనేక అనుభూతులను అందిపుచ్చుకొని శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డా. డి. తిరువెంగళ చారి, కోర్స్ కోఆర్డినేటర్, కంబైన్డ్ ఫౌండేషన్ కోర్స్, గ్రూప్× సర్వీస్ అధికారులు 2026 (బ్యాచ్) తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆదరణతో గెలుపు దిశగా దూసుకుపోతున్న "నీరటి"



గోదావరిఖని//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నీరటి శ్రీనివాస్ ప్రజల విశేష ఆదరణతో ఎన్నికల ప్రచారంలో ముందంజలో కొనసాగుతున్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకుంటూ సాగుతున్న ఆయన సేవాభావం డివిజన్ ప్రజల మనసులను గెలుచుకుంటోంది.అధికారం ఉన్నా లేక పోయినా ప్రజల మధ్యే ఉంటూ ప్రతి సమస్యను స్వయంగా తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు చూపే నాయకుడిగా నీరటి శ్రీనివాస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. డివిజన్‌లోని ప్రతి వీధి, ప్రతి కాలనీ, ప్రతి ఇంటితో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అన్న, తమ్ముడు, అక్క, నాన్న అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను వింటున్న ఆయన,తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పింఛన్లు, పేదల గృహాలు, యువత ఉపాధి వంటి అంశాలపై ప్రజలతో విస్తృతంగా చర్చిస్తున్నారు. ప్రతి సమస్యను గమనించి, గెలిచిన వెంటనే ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని భరోసా ఇస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నారు. 41 డివిజన్ ప్రజలు సైతం "శ్రీనన్న గెలిస్తేనే మా ఇంట్లో మనిషిలా ఉంటారుడ మా సమస్యలు పరిష్కరిస్తారు" అనే నమ్మకంతో ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. ప్రచార సమయంలో అనేక ప్రాంతాల్లో స్థానికులు నిరాజనాలు పలుకుతూ, ఆశీర్వదిస్తూ గెలుపు దిశగా ముందుకు నడిపిస్తున్నారు. యువత, మహిళలు, వృద్ధులు అన్న వర్గాల నుంచి ఆయనకు అనూహ్యమైన స్పందన లభిస్తోంది.ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీరటి శ్రీనివాస్, గెలిస్తే తాను ఒక్కరే కార్పొరేటర్ కాదని, 41వ డివిజన్ ప్రజలందరూ కార్పొరేటర్లేనని నినాదంతో ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి నిర్ణయం ప్రజలతో చర్చించి తీసుకుంటానని ఆయన స్పష్టం చేస్తున్నారు. డివిజన్ అభివృద్ధే పరమావధిగా పారదర్శక పాలన, బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధిత్వం అందిస్తానని హామీ ఇస్తూ ఆయన ముందుకు సాగుతున్నారు. ప్రజల నమ్మకం, ఆశీర్వాదాలతో గెలుపు లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న నీరటి శ్రీనివాస్, రామగుండం 41వ డివిజన్‌లో ప్రధాన ఆశావహుడిగా నిలుస్తున్నారు.

## విద్యారంగాన్ని తుంగలో తొక్కిన బీజేపీ ప్రభుత్వం..





నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఎఫ్‌సీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 202627 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులు తీవ్ర నిరాశకు గురిచేశాయని ఆయన పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే విద్యారంగాన్ని ప్రాధాన్యంగా చూడాల్సిన సమయంలో, బీజేపీ ప్రభుత్వం విద్యను పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపించారు.మొత్తం కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన మొత్తం కేవలం రూ.1,39,289 కోట్లే ఉండటం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. ఇది మొత్తం బడ్జెట్‌లో సుమారు 2.6 శాతం మాత్రమేనని, జీడీపీలో విద్యకు 6 శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి ఇది చాలా దూరంగా ఉందని అన్నారు. పాఠశాల విద్యకు కేటాయించిన రూ.83,562 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి సమస్యలు పరిష్కారమవ్వవని స్పష్టం చేశారు.దేశ వ్యాప్తంగా వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే విధానం అమలవుతుండటం గ్రామీణ ప్రాంతాలు, పేద కుటుంబాల పిల్లల విద్యా హక్కులను దూరం చేసే ప్రయత్నమేనని దామెర కిరణ్ మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు పెంచకపోవడం వల్ల ప్రభుత్వ విద్య మరింత వెనుకబడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఉన్నత విద్య కోసం కేటాయించిన రూ.55,727 కోట్లు విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, పరిశోధనా సంస్థల అభివృద్ధికి పూర్తిగా సరిపోవని ఆయన వ్యాఖ్యానించారు. ఫీజుల పెంపు, స్కాలర్‌షిప్‌ల తగ్గింపుతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, నూతనంగా ఏర్పాటు చేస్తామంటున్న యూనివర్సిటీలకు ఈ నిధులు చాలవని స్పష్టం చేశారు. సాంకేతిక విద్యా రంగానికి కేటాయింపులు సుమారు రూ.23 వేల కోట్లకే పరిమితం చేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను మరింత పెంచే పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ, ఐఐటీ, ఎన్ఐటీల్లో యువతకు నాణ్యమైన నైపుణ్యాలు అందించాల్సిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తోందని అన్నారు. మహిళా విద్యను ప్రోత్సహిస్తామని జిల్లాకు ఒక బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించినా, దానికి అవసరమైన నిధులు కేటాయించక పోవడం బీజేపీ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని దామెర కిరణ్ పేర్కొన్నారు. నూతన విద్యా విధానం 2020 అమలు చేస్తామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం, దానికి కావాల్సిన ఆర్థిక వనరులు కేటాయించకపోవడం విద్యాభివృద్ధిపై నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని అన్నారు. ఒకవైపు విద్యాభివృద్ధి అంటూనే, మరోవైపు పాఠశాలల మూసివేతలు, నిధుల కోతలతో ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగానికి కేటాయింపులను పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతలను నిలిపి వేయాలని, విశ్వవిద్యాలయాలు మరియు సాంకేతిక విద్యా సంస్థలను బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి సయ్యద్, ఎం తారా సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు రామార్జున్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే వేసవిలో నీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు....
### ఎంపీడీవో కథలప్ప





నాగర్‌కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 02 ఆకాంక్ష : వచ్చే వేసవి కాలంలో మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎంపీడీవో కథలప్ప తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో నీటి సరఫరా వ్యవస్థపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. మంగనూరు, వట్టెం, వెలుగొండ గ్రామాల్లో అధికారులతో కలిసి పర్యటించి తాగునీటి వసతులు, బోరు బావుల పరిస్థితి, ట్యాంకుల నిల్వ సామర్థ్యం, మిషన్ భగీరథ నీటి సరఫరా అంశాలను పరిశీలించారు.వేసవిలో ప్రతి ఇంటికి తాగునీరు అందేలా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఎంపీడీవో ఆదేశించారు. నీటి వనరుల సంరక్షణ, అవసరమైన చోట అదనపు ఏర్పాట్లు, మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో నీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి అంతరాయాలు లేకుండా ముందుగానే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదే విధంగా మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల ఏర్పాట్లను కూడా అధికారులు పరిశీలించారు. ట్రైబల్ వెల్ఫేర్ ఏజెన్సీ ద్వారా కల్వకుంట తండా నుంచి మాన్య తండా వరకు రూ.71 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి మంజూరైన పనులపై సోమవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. రోడ్డు నిర్మాణంతో పాటు తండాల్లో ఇంటింటికి తాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వచ్చే వేసవిలో గిరిజన గ్రామాలు, తండాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్రంగా సమీక్షించారు.ఈసందర్భంగా కల్వకుంట తండా గ్రామ సర్పంచ్ సరోజ మాట్లాడుతూ, గ్రామాల్లో తాగునీటి వసతులు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల కనెక్షన్లు, బోరు బావుల పరిస్థితి, నీటి ట్యాంకుల సామర్థ్యంపై అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించడం శుభ సూచకమన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలు, తండాల్లో ఎదురవుతున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమన్నారు.ట్రైబల్ వెల్ఫేర్ ఏజెన్సీ ద్వారా కల్వకుంట తండా నుంచి మాన్య తండా వరకు రూ.71 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి సాంక్షన్ మంజూరు కావడం అభివృద్ధికి శుభసూచికమని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో తండాల ప్రజలకు రాకపోకలు మరింత సులభమవుతాయని అధికారులు వివరించారు. అలాగే తండాల్లో తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, గృహ నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు.ప్రజలు తెలిపిన సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ అధికారులు హామీ ఇచ్చారు. వేసవి కాలంలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా నీటి వనరుల సంరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, గిరిజన తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరింత వేగం వస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు స్పష్టం చేశారు.

### రూ.40 వేల విలువైన గంజాయి, ఆటో స్వాధీనం...
## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్...



పెద్దపల్లిటౌన్/ఫిబ్రవరి 02 ఆకాంక్ష : జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను పెద్దపల్లి టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.40 వేల విలువైన ఎండు గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పెద్దపల్లి టౌన్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లాకు చెందిన ఖాజా బషిరుద్దీన్ (24), షోయబ్ అక్తర్ (23) అనే ఇద్దరు వ్యక్తులు గంజాయికి బానిసలై, జల్సాల కోసం డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమ రవాణాకు పాల్పడ్డారు. ఈ క్రమంలో నాగపూర్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయించేందుకు ప్రణాళిక రూపొందించారు. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో గంజాయిని ఆటోలో కరీంనగర్ వైపు తరలిస్తుండగా, పెద్దపల్లి కలెక్టరేట్ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. పోలీసులను గమనించిన నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేయగా, అనుమానంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అక్రమ రవాణా విషయం వెలుగులోకి వచ్చింది.నిందితుల వద్ద నుంచి 807.52 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.అలాగే రవాణాకు ఉపయోగించిన బజాజ్ ఆటోను సీజ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com